

# విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 31, డిసెంబర్ 2023 | 8 పేజీలు


## సమిష్టి కృషితో క్రైమ్ రేట్ తగ్గించగలిగాం

### ఎస్సీ, ఎస్టీ కేసులు గత ఏడాదితో పోల్చితే 22 శాతం తగ్గుదల : ఎస్పీ

**విశాలాంధ్ర – కడప :** వై.ఎస్.ఆర్ జిల్లాలో పోలీస్ శాఖ సమర్ధవంతంగా పనిచేయడం వల్లే 2023 లో నేరాలు గణనీయంగా తగ్గాయని, పోలీసులు సమష్టిగా పనిచేయడం వలనే సాధ్యమైందని జిల్లా ఎస్.పి శ్రీ సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ గారు పేర్కొన్నారు. పోలీసింగ్ లో వినూత్నమైన మార్పులు తీసుకురావడంతోనే ఇది సాధ్యమైనదని, మరింత ద్విగుణీకృత ఉత్సాహంతో 2024 లో మరింత మెరుగైన పోలీసింగ్ తో ప్రజలకు ఉత్తమమైన సేవలు అందిస్తాం. గత సంవత్సరంతో పోల్చుకుంటే 2023 లో అన్ని రకాలైన నేరాలు నియంత్రణలో గణనీయమైన మార్పు కనిపించింది. గతంలో నమోదైన కేసులతో పోల్చుకుంటే ఎక్కువ స్థాయిలో నేరాలను నియంత్రించడంలో పోలీసులు సఫలీకృతం అయ్యారు.

**గణనీయంగా నేరాలు తగ్గుదల:** విజిబుల్ పోలీసింగ్, అసాంఘిక శక్తులపైనా నిఘా, అవగాహన కార్యక్రమాలను చేపట్టడం, పి.డి యాక్ట్ ప్రయోగం, -7లో

## ఆశాల ఉద్యమ బాట

- కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి
- మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలి
- సాధారణ సెలవులు, మేటర్నిటీ సెలవులు ఇవ్వాలి
- రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు పెన్షన్ 10 వేలు ఇవ్వాలి

: రాష్ట్ర అధ్యక్షులు పి సుభాషిణి డిమాండ్

**విశాలాంధ్ర–కడప రూరల్ :** తమ సమస్యలు పరిష్కారించాలని కోరుతూ జనవరి 2వ తేదీ నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారికి వినతి పత్రం ఇచ్చే కార్యక్రమంతో ఉద్యమం చేపట్టనున్నట్లు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి. సుభాషిణి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆశా యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు గుంటి వేణుగోపాల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి శాంతమ్మ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి పి.వి.రమణమ్మలు తెలిపారు. ఈ మేరకు శనివారం కడప ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో యూనియన్ రాష్ట్ర సమితి ఆధ్వర్యన వినతి పత్రాలను విడుదల చేశారు. ఆశాలను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని, మెడికల్ ఉద్యోగులకు ఇచ్చు అన్ని సౌకర్యాలు ఆశాలకు కూడా ఇవ్వాలని, ఎన్ హెచ్ ఎం కు సంబంధం లేని పనులు ఆశలతో చేయించరాదని, ప్రభుత్వ సెలవులు, వేతనంతో కూడిన మేటర్నిటీ లీవ్, మెడికల్ లీవులు ఇవ్వాలని అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల రూపాయలు, -2లో

## కొత్త సంవత్సరంలో సంక్షేమ పథకాల జాతర: కలెక్టర్

**విశాలాంధ్ర–రాయచోటిటౌన్:** రాబోయే నూతన సంవత్సరం లో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల జాతర చేయనుంది. జనవరి, ఫిబ్రవరి మాసాలలో అమలు చేయనున్న సంక్షేమ పథకాలను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం రాయచోటి కలెక్టరేట్ నుంచి "2024 జనవరి ఒకటో తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణం లో నిర్వహించనున్న వైయస్సార్ పెన్షన్ కానుక క్రింద కొత్తగా పెంచిన పెన్షన్ల పంపిణీ, జనవరి 17 నుంచి వైయస్సార్ ఆసరా రుణమాఫీ నాలుగో విడత పంపిణీ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలకు ఫిబ్రవరి 5న వైయస్సార్ చేయూత కింద లబ్ధి పంపిణీ, అలాగే జనవరి 19న విజయవాడలో గౌరవ ముఖ్యమంత్రివర్యులచే గౌ. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహావిష్కరణ" తదితర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడానికి తీసుకోవాల్సిన చర్యలు, చేయవలసిన ముందస్తు ఏర్పాట్లపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండల స్పెషల్ అధికారులు, డిఆర్డిఏ ఏపీఎం లతో కలెక్టరు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.

**జనవరి 1 నుంచి వైయస్సార్ పింఛన్ కానుక:** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం 2024 జనవరి 1 నుండి వైయస్ఆర్ పెన్షన్ కానుకను రూ.2,750 నుండి రూ.3,000 లుకు పెంచి అవ్వాతాతలకు అందించనుంది. జన వరి 3న ముఖ్యమంత్రి గారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఇందుకు జనవరి 1 నుండి 8వ తేది వరకు పండుగ వాతావర ణంలో మండల స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఏరోజు ఏ మండలంలో కార్యక్రమం నిర్వహిస్తారో... ఆరోజు ఆ మండలంలో కొత్తగా పెంచిన పింఛను పంపిణీ చేయబడుతుందన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న పింఛనుదారుల వివరాలను మొబైల్ అప్లికేషన్లో వందశాతం వెంటనే వెరిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. స్థానిక శాసనసభ్యులను, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని జనవరి 2 నుంచి 8 లోపు మండలాల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు.

**వైయస్సార్ ఆసరా జనవరి 23న ప్రారంభం:** జనవరి 23న వై.యస్.ఆర్ ఆసరా నాలుగో విడత లబ్ది పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తారన్నారు. ఇందుకు జనవరి 17 నుంచి 22 వరకు ముందస్తు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డిఆర్డిఏ సిబ్బంది.. మహిళా సంఘాల వారీగా, సచివాలయం వారీగా సిబ్బందికి అవగాహన కల్పించి తగు సూచనలు జారీ చేయాలన్నారు. 23న ఆసరా కార్యక్రమం ప్రారంభం అనంతరం 24 నుంచి 31 వరకు స్థానిక శాసనసభ్యులు ద్వారా మండల స్థాయిలో కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాల న్నారు.

**ఫిబ్రవరి 5న వైయస్సార్ చేయూత:** ఫిబ్రవరి 5న వై.యస్.ఆర్ చేయూత పథకాన్ని -7లో

## రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం

### ప్రజాధనం లూటీ- అడుగడుగునా జననీరాజనం
### సంక్షేమం పేరుతో దగా: టీడీపీ ఇన్‌ఛార్జి 'భూపేష్' ధ్వజం

**విశాలాంధ్ర–యర్రగుంట్ల :** ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ దౌర్జన్యపాలనపై నిప్పులు చెరుగుతూ ప్రజలకు వెన్నుదన్నుగా నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ నియోజకవర్గ తెదేపా బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న బాబుషూరిటీ –భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం శనివారం మండల కేంద్రమైన ముద్దనూరులో అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా భూపేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతున్న నియంత పాలన కారణంగా సామాన్య, మధ్యతరగతి ప్రజల బతుకులు భారంగా మారాయని ప్రతి రంగంలో పన్నులను పెంచుకుంటూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న తీరు రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా నియంతపాలనకు పరాకాష్టగా పన్నులు, ఛార్జీల పెంపు ఉందని గుర్తుచేశారు. ప్రభుత్వ ప్రకటనలకు, పాలనకు పొంతనే లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. రాష్ట్రానికి పట్టిన దరిద్రాన్ని వదిలించాలన్నా..వచ్చే ఎన్నికల్లో వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించాలని ఈ సందర్బంగా భూపేష్ ప్రజలకు పిలుపునిచ్చారు.

**గజమాలలతో ఘనస్వాగతం:** టీడీపీ శ్రేణులు పెద్దఎత్తున తరలి వచ్చి ఘనస్వాగతం పలికారు. గజమాలలతో భూపేష్‌ను సత్కరించారు. అడుగడుగునా యువనేతకు జననీరాజనాలు పలికారు. దారిపొడవునా పూలు చల్లుతూ బాణాసంచా పేలుళ్లతో కార్యకర్తలు, యువత, చిన్నారులు జయజయధ్వానాలు పలికారు. మహిళలు ఎక్కడికక్కడ హారతులు పట్టి తిలకం దిద్దారు. భూపేష్ రాకతో శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలెత్తింది. ఆద్యంతం కార్యక్రమం ఉల్లాసభరిత వాతావరణంలో కొనసాగింది. భూపేష్ ఆత్మీయ పలకరింపుతో ప్రజలు తడిసిముద్దయ్యారు. అంతకుముందు -2లో

## అన్ని రంగాల్లో వైసిపి ప్రభుత్వం విఫలం: టీడీపీ

**విశాలాంధ్ర– కడప కార్పొరేషన్:** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అయిందని టీడీపీ కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జి వి.ఎస్. అమీర్ బాబు, సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి విమర్శించారు. శనివారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ప్రారంభించారు. అక్కడి నుంచి రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపారస్తులను పలకరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని రకాల పన్నులు ప్రజల నెత్తిన వేసి భారం మోపుతున్నారని విమర్శించారు. తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచడం, మూడుసార్లు ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచడం ప్రజలపై పెను భారం మోపినట్లు అయిందని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా పెట్రోల్, డీజిల్ మన రాష్ట్రంలో ఉన్నాయని పేర్కొన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే హారాలు తగ్గించాలని ప్రజలు తమను కోరుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో అంగన్వాడీలకు ఉద్యోగ భరోసా లేదని, ప్రతిపక్ష నేతగా జగన్ ఉన్నప్పుడు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతుంటే -7లో

# అనుమతి లేకుండా ఫ్లెక్సిలో ఫోటో

## చర్యలు తీసుకోవాలని సీఐకి వినతి

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: పట్టణంలోని ఎర్రన్నకొట్టాలకు చెందిన ఆర్.రవి కుమార్ సన్ ఆఫ్ సుందర్ రాజు నా అనుమతి లేకుండా ఫ్లెక్సిలో ఫోటో పెట్టారని చర్యలు తీసుకోవాలని త్రీటౌన్ సీఐ వెంకటరమణకు వినతిపత్రాన్ని అందచేశారు. స్థానిక త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ వెంకటరమణను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సంధర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ మాట్లాడుతూ 6వ వార్డులోని టీడీపీకి చెందిన మాజీ కౌన్సిలర్ తాతిశ్రీనివాసులు యాదవ్ రవికుమార్ అనుమతి లేకుండా టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సిలో ఫోటో పెట్టడమే కాకుండా, బలవంతంగా టీడీపీ చేరాలంటూ వత్తిడి తెస్తున్నారని, కావున మాజీ కౌన్సిలర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ త్రీటౌన్ సీఐకి వినతిపత్రాన్ని అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పడిగాల దస్తగిరి, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కౌన్సిలర్ ఇర్ఫాన్

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: పట్టణంలోని అర్చనా థియేటర్ దగ్గర చేపడుతున్న సీసీ రోడ్డు పనులను కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష పరిశీలించారు. తన వార్డులో ప్రజలకు అవసరమైన మౌళిక వసతులను కల్పించడం జరిగిందని, అందులో భాగంగా సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. వార్డులో ఏవైన సమస్యలు ఉంటే ప్రజలు తనను సంప్రదిస్తే పరిష్కారానికి కృషి చేస్తానని కౌన్సిలర్ ఇర్ఫాన్ తెలిపారు.

## ప్రతి రైతు ఈ క్రాప్ చేయించుకోవాలి

విశాలాంధ్ర–బ్రహ్మంగారి మఠం: మండలంలోని అన్ని గ్రామాల రైతులు రబీ కాలానికి అనగా ఎండకారు అక్టోబర్ ఒకటో తారిఖు నుండి సాగు చేసిన వరి, మినుము, మొక్కజొన్న, జొన్న, నువ్వులు మరియు ఇతర పంటలకు తప్పకుండా తమ గ్రామాల పరిధిలోని రైతుభరోసా కేంద్రాలలో పంట నమోదు అనగా ఈ క్రాప్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ క్రాప్‌కు గాను ఆధార్‌కార్డు, 1బి మరియు ఫోన్‌నెంబర్ తీసుకువెళ్లి గ్రామ వ్యవసాయ సహాయకుల దగ్గర నమోదుచేయించుకోవాలని తెలిపారు. ప్రస్తుతం సీజన్‌లో వర్షాభావం తక్కువ ఉండటం వల్ల మరియు ఆశించిన దిగుబడులు రాని వలన ప్రభుత్వం నుంచి ఏదైన అనగా పంటల భీమా గాని, పంట నష్టం గాని మరియు పంటల మద్దతు ధర కానీ, ఏ ఇతర పరిహారాలు గాని రైతుకు అందాలంటే తప్పకుండా పంట నమోదు అనగా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని తెలిపారు.

## ... అభివృద్ధి శూన్యం

(మొదటి పేజీ తరువాయి) స్థానిక అమ్మవారిశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భూపేష్ నాయకులు, కార్యకర్తలతో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు తెదేపా అధికారంలోకి రాగానే చేకూరు ప్రయోజనాలను వివరించారు. రాబోవు ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయడం ద్వారా చంద్రబాబును ముఖ్యమంత్రిగా, తనను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు సహకరించాలని భూపేష్ ప్రజలకు వినతిచేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపు రంరమణారెడ్డి, మంజుల సాగర్, బాబు, అడ్వకేట్ డామోదర్, బాబా, అమీర్, గఫూర్, మంజుల సురేష్, అబ్దుల్‌ఖాదర్, రంగారెడ్డి, ఖాన్, వల్లెపు నాగరాజు, వల్లెపు గంగరాజు, కుడుముల భాస్కర్, కటిక భాస్కర్‌రెడ్డి, చైతన్య, ఓబులేసు, చిన్న, వరదరాఘవ, శ్రీనాథ్, అంజి, టోనీ, శివమణి, బద్రి జనసేనపార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# ఎస్టీయు వజ్రోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : స్వాతంత్ర్యోద్యమంలో ఉద్భవించిన ఘనచరిత్ర కలిగిన సంఘం ఎస్టీయు అని ఆ సంఘ రాష్ట్రమాజీ ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి తెలిపారు. శనివారం కడపలోని వివిఆర్ ఎస్టీయు భవన్‌లో జరిగిన సంఘ వజ్రోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రఘునాథరెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయ, విద్యారంగ సంక్షేమమే ధ్యేయంగా ఆవిర్భవించినది మొదలు నేటివరకు ఎన్నో ఉద్యమాలకు సారథ్యం వహించి ముందుండి పోరాడిన సంఘం ఎస్టీయు అన్నారు. సంఘం ఆవిర్భవించి డెబ్బైఐదు సంవత్సరాలు పూర్తయిన సంధర్భంగా వచ్చేనెల పన్నెండు, పదమూడు తేదీలలో కర్నూలులో వజ్రోత్సవ వేడుకలు జరుగనున్నాయని తెలిపారు. ఎస్టీయు ఆధ్వర్యంలో గత ప్రభుత్వాలతో సంప్రదింపుల ద్వారా, పోరాటాల ద్వారా సాధించుకున్న వాటికి నేటి ప్రభుత్వం తూట్లు పొడుస్తూ, పెన్షన్ లాంటి సౌలభ్యాన్ని రద్దుచేసి, సిపియస్ ను అమలులోనికి తెచ్చి ఉద్యోగులపాలిట నిరంకుశంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. గత కొన్నేళ్లుగా ఐదు తరగతులతో నడుస్తున్న ప్రాథమిక పాఠశాలలను విలీనప్రక్రియ పేరుతో బలహీనపరచి, నిర్వీర్యం చేయడం తగదన్నారు. విద్యాపరమైన సంస్కరణలు చేసేటపుడు ఆచి తూచి వ్యవహరించ కుండా, చేపడుతున్న తొందంపాటు నిర్ణయాలతో విద్యారంగం ప్రమాదపుటం చుల్లో ఉందన్నారు. చివరకు ఉపాధ్యాయులు దాచుకున్న పిఎఫ్, ఎపిజిఎల్ఐ లాంటి ఖాతాలలోని సొమ్మును కాజేసి, లోన్లు మరియు ఫైనల్ పేమెంట్లకోసం వారు పెట్టుకున్న ధరఖాస్తులు సంవత్సరకాలం పాటు, నెలల తరబడి పెండింగులో పెట్టడం ఈ ప్రభుత్వంలోనే చూస్తున్నామన్నారు. వచ్చేనెలలో జరుగబోవు వజ్రోత్సవ వేడుకలలో సమస్యలపై చర్చించి, ఉద్యమకార్యాచరణ చేపడతామన్నారు. కావున ఉపాధ్యాయలోకం పెద్దఎత్తున తరలివచ్చి, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, వెంకటసుబ్బయ్య, రాష్ట్ర నాయకులు బాల గంగిరెడ్డి, గురుకుమార్, ఇలియాస్ భాష, సురేష్ బాబు, నరసింహారెడ్డి, జయరామయ్య, సంగమేశ్వరరెడ్డి, శివారెడ్డి, పాలకొండయ్య, రాధాక్రిష్ణమూర్తి, ఓబన్న, రామ్మోహన్ పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధుల ఇళ్లను ముట్టడించిన అంగన్వాడీలు

విశాలాంధ్ర–వేంపల్లె: పులివెందుల నియోజకవర్గం వేంపల్లి లో శనివారం అంగన్వాడీలు ప్రజా ప్రతినిధుల ఇళ్లను ముట్టడించారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ సానుకూల దృక్పథంతో పరిష్కరించాలంటూ జడ్పిటిసి రవి కుమార్ రెడ్డి ఇంటిని ముట్టడించారు. అనంతరం వారి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని రవి రెడ్డికి అందజేశారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించం టూ చేస్తున్న సమ్మె శనివారం నాటికి 19వ రోజుకు చేరుకొంది. దీంతో అంగన్వాడీ మహిళాలు అందరు జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, వైకాపా మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి ఇళ్లను ముట్టడి చేసి వినతిపత్రాలను అందజేశారు. అలాగే అంగన్వాడీల సమస్యలను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని అంగన్వాడీ సంఘాల నాయకురాలు సరస్వతి, లలిత, సావిత్రి, శైలజా, శాంత కుమారి, శ్యామలాలు కోరారు. పెరిగిన ధరలతో తమకు తమకు వచ్చే జీతాలు కుటుంబ పోషణకు సరిపోవడం లేదని అంగన్వాడీ మహిళాలు ప్రజా ప్రతినిధులు దృష్టి తెచ్చారు. అలాగే ప్రజాప్రతినిధులు ఇళ్ల వద్దకు అంగన్వాడీల ఐక్యత వర్ధిల్లాలని అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అంగన్వాడీల సమస్యలను సిఎం జగన్ , ఎంపి అవినాష్ రెడ్డిల దృష్టికి తప్పకుండ తీసుకెళ్తామని జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, ఎపిఐఐసి డైరెక్టర్ చంద్ర ఓబుల్ రెడ్డిలు అంగన్వాడీ మహిళాలకు హామీ ఇచ్చారు.

## విజేతలకు బహుమతుల ప్రదానం

విశాలాంధ్ర–వేంపల్లె: స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ' సేవ్ ద గర్ల్ చైల్డ్ 'అను అంశంపై జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో ప్రథమ విజేతగా పూజ, ద్వితీయ విజేతగా రోష్ని ,తృతీయ విజేతగా పావని అలాగే వక్తృత్వ పోటీలలో మైనారిటీ ఉర్దూ గురుకుల పాఠశాల విద్యార్థిని మొదటి విజేతగా పౌజియా, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి ద్వితీయ విజేతగా ఎన్ .జాహ్నవి, గురుకుల పాఠశాల విద్యార్థి తృతీయ విజేతగా సమీరా, చిత్రలేఖనం పోటీలలో బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ ,తృతీయ విజేతలుగా నీరజ, సందీశ్వరి, పూజితలు నిలిచారు. ఈ సందర్భంగా ఎంపికైన విజేతలను పాఠ శాల విద్యార్థులు చెరుకూరు శ్రీనివాస్ అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.... ఈ విద్యార్థులు మండల స్థాయిలో విజేతలుగా ఎంపికయ్యారని తదుపరి జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటారని వారు పేర్కొన్నారు.

## కోవరంగుట్టపల్లెలో న్యూఇయర్ సంబరాలు

విశాలాంధ్ర–పులివెందుల: సింహాద్రిపురం మండలం కోవరంగుట్టపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శనివారం ముందస్తుగా న్యూ ఇయర్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. 2023 వ సంవత్సరం నకు ముగింపు పలుకుతూ 2024 నూతన ఆంగ్ల సంవత్సరం నకు ఆహ్వానం అందిస్తూ పాఠశాలలోని విద్యార్థులచేత ఉపాధ్యాయుడు అంగడి నాగేంద్ర ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేశారు. రాబోయే నూతన సంవత్సరం లో విద్యార్థులందరి జీవితాలలో మంచిగా జరగాలని వారు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందదాయకంగా ఉండాలని ఆశీస్సులు, దీవెనలు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామ సుబ్బారెడ్డి,, ప్రశాంతి, జ్యోతి, సురేంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిమెంటు రోడ్డుకు భూమిపూజ

విశాలాంధ్ర–యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధి 4వ కౌన్సిల్ వార్డులో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ప్రాంతంలో శనివారం మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి సిమెంటు రోడ్డు నిర్మాణం పనులకు భూమిపూజ చేశారు. 4, 5 వార్డుల కౌన్సిలర్లు కల్లూరు చంద్ర ఓబుల్‌రెడ్డి, తుంగా వెంకటరామిరెడ్డి ఇక్కడి సమస్యను అధికారుల దృష్టికి పలు దఫాలు తీసుకుపోవడం, గడపగడపకు కార్యక్రమంలో పర్యటించిన ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి దృష్టికి స్థానికులు సమస్యను తీసుకెళ్లడంతో రోడ్డు పనులకు మోక్షం లభించిందని చెప్ప వచ్చు. ఈ నేపథ్యంలో రూ.12లక్షలతో ఈ పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నారాయణరెడ్డి, రామలింగారెడ్డి,కెవి సుబ్బారెడ్డి, ఎరికల్‌రెడ్డి, నిడిజువ్వి రాజారెడ్డి, మోపూరి ప్రశాంత్, సాయిప్రసాద్ రెడ్డి, కమీషనర్ పగడాల జగన్నాథ్, ఏఈ సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : కడప నగరంలోని ఎన్జీవో కాలనీలో ఉన్న గురుకుల్ విద్యాపీఠ్ హై స్కూల్ నందు ముందస్తు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు ఆటపాటలతో కేరింతలు కొట్టారు. నూతన సంవత్సరం కేకును కట్ చేసి 2023గుడ్ బై చెప్పి 2024 స్వాగతం పలుకుతూ ఉత్సాహంగా సిందువులు వేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఏ.వీర కుమారి, పాఠశాల ప్రిన్సిపాల్ మునిచంద్ర, వైస్ ప్రిన్సిపాల్ నరసింహ, క్యాంపస్ ఇంచార్జ్ విశ్వేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆశాల ఉద్యమ బాట

(మొదటి పేజీ తరువాయి)పెన్షన్ 10 వేల రూపాయలు ఇవ్వాలని ఏ కారణముతో ఆశా కార్యకర్త చనిపోయిన పది లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, రాజకీయ వేధింపులు, అధికారుల వేధింపులు తొలగించాలని అన్నారు. ఏఎన్ఎం ట్రైనింగ్ చేసిన ఆశా వర్కర్లకు పర్మనెంట్ పోస్టులు భర్తీ సందర్భంగా వెయిటేజ్ మార్కులు ఇవ్వాలన్నారు. ఇతర అనేక డిమాండ్స్ సాధన కోసం పోరాటం చేస్తున్నామని అన్నారు.ఆశాల సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉద్యమ కార్యాచరణ జనవరి 5వ తేదీ నిరసన కార్యక్రమం, 8వ తేదీ మండల తాసిల్దార్ గార్లకు వినతిపత్రం ఇవ్వాలి, 10వ తేదీ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డీవోకి వినతి పత్రం, 11వ తేదీ డి ఎం అండ్ హెచ్ ఓకి వినతి పత్రం ఇవ్వాలని పిలుపు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సుజాత, నారాయణమ్మ, ఖాజీపేట దేవి, సరళ, డోర్ తీ, బేబీ, మిడుతూరు లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## ఎప్పుడు ఎన్నికలు జరిగినా సీఎం జగన్‌దే గెలుపు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విజయం తథ్యమని వైసీపీ ఫ్యాన్ గాలికి ఎవరూ తట్టుకోలేరని తిరిగి ముఖ్య మంత్రి కావడం తథ్యమని ఒంటిమిట్ట మండల వైసీపీ యువ నాయకులు సిగె రమణా రెడ్డి అన్నారు. శనివారం ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గ ప్రజలకు, ఒంటిమిట్ట మండల ప్రజలకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు, సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు వైసీపీ కార్యకర్తలు, ఒంటిమిట్ట మండల ప్రజలు, రాజంపేట మండల ప్రజలు సుఖసంతోషాలతో జరుపుకోవాలని అలాగే భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు ఘనంగా జరుపుకోవాలని మీ అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలోని మహిళలందరు సంక్రాంతికి వేకువజామున రంగులు వేసుకొని సంక్రాంతి శోభ తెస్తారని మహిళలందరికీ నా కృతజ్ఞతలు అని తెలిపారు. జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఆయన విజయానికి కారణమన్నారు. మహిళలకు పెద్దపీట వేశారని జనవరి 1వ తేదీ నుంచి మహిళలకు, వృద్ధులు, వికలాంగులకు రూ.3వేలు పెన్షన్ చేసి వారిని ఆదుకుంటున్న ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రిని మనం ఎన్నడూ చూడలేమని రాబోవే 2024 ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.

## బత్యాల ఎమ్మెల్యేగా త్వరలో రాజంపేటకు మంచి రోజులు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాజంపేట ఎమ్మెల్యేగా బత్యాల చెంగలరాయుడు త్వరలో గెలవబోతున్నారని,రాజంపేటకు మంచి రోజులు రానున్నాయని మంటపంపల్లి నివాసి, ఒంటిమిట్ట మండల సీనియర్ నాయకులు ఉన్నం కిరణ్ స్వామి అన్నారు. శనివారం ఒంటిమిట్టలో అయన మీడియాతో మాట్లాడుతూ ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో రాజంపేట ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని తెలుగుదేశం ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి సూన్యం అని అయన అన్నారు. బత్యాల చెంగలరాయుడు రెండు పర్యాయాలు ఎమ్మెల్సీగా చేసారని కోడూరులో అయన చేసిన అభివృద్ధి గురించి అక్కడ ప్రతిగ్రామంలో చెప్తారని అన్నారు. అభివృద్ధి పైన విజన్ ఉన్న నాయకుడు బత్యాల అని అయనను రాజంపేట ఎమ్మెల్యేగా గెలిపిస్తే రాజంపేట రూపురేఖలు మారిపోతా యన్నారు. అన్నమయ్య ప్రాజెక్ట్ పూర్తి చేస్తారని అల్విన్ స్థానంలో ఎదో ఒక ఫ్యాక్టరీ తెస్తారని మెడికల్ కాలేజీ, జిల్లా కేంద్రం కూడా తిరిగి సాధిస్తారని ఒంటిమిట్ట చెరువులో శాశ్వతంగా నీరు వుండే విధంగా చేసి ఒంటిమిట్టను పర్యాటకంగా అభివృద్ధి చేస్తారని ఇవన్నీ జరగాలంటే బత్యాల చెంగలరాయుడును రాజంపేట ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో ప్రజలు గెలిపించాలని కిరణ్ స్వామి అన్నారు.

### ఇంటింటా టిడిపి ప్రచారం

విశాలాంధ్ర - కమలాపురం : బాబు షూరిటీ భవిషతు గ్యారెంటీ కార్యక్రమాన్ని పట్టణంలోని కాలనీలో ఇంటిం టా టిడిపి ప్రచార కార్యక్రమాన్ని తెలుగు దేశం ఎస్సీ సెల్ నియోజకవర్గం మేరిన్ ప్రసాద్ శనివారం ఈ సందర్భంగా ఆయన వార్డు పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి మహానాడులో ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను స్థానిక ప్రజలకు తెలుగుదేశం సంబంధిత కరపత్రాలను పంపిణీ చేశారు.

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఆఫీజుల్లా

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఆఫీజుల్లా ను నియమిం చినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గిడుగు రుద్రరాజు తనపై నమ్మకంతో మండల అధ్యక్షులు గా నియమించినందుకు కృతజ్ఞత లు తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అ న్నారు. ఈ కార్యక్రమం లో మహబూబ్‌బాష,హజరై శుభాకాంక్షలు తెలిపారు.

# మానిఫెస్టో అమలులో జగన్ సర్కార్ విఫలం

విశాలాంధ్ర- కమలాపురం : స్థానిక రైల్వే గేట్ సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహిం చారు. మానిఫెస్టో అమలులో 85% జగన్ సర్కార్ విఫలమైన నియోజకవర్గం రైతు నాయకులు చాపాటి ప్రభాకర్ రెడ్డిమైనార్టీ అధ్యక్షులు ఖాదర్ భాషలు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి గత పాదయాత్రలో సమయములో బుగ్గలు రుద్దుత్తు ముద్దులు పెడుతూ అనేక హామీలు కురిపించి, అని అన్నారు ముఖ్యమంత్రి అయ్యాక ఇచ్చిన హామీలు అమలు చెయ్యలేని ముఖ్యమంత్రి, యూనివర్సిటీలు తిరుగుతు విద్యార్థులతో ఆంధ్ర రాష్ట్రంలో పెట్టుబడుల కోసం 25 ఎంపీలకు 25 ఎంపీ సీట్లు ఇవ్వండి కేంద్రం యొక్క మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని చెప్పిన నేడు ప్రత్యేక హోదాపై ఎలాంటి ప్రత్యయం లేదన్నారు ముఖ్యమంత్రి, మద్యపానం నిషేధం చేస్తానని అక్క చెల్లకు హామీ ఇచ్చి ఓట్లు వేయించుకుని అదే మద్యపానం మీద అప్పులు తెచ్చిన ముఖ్యమంత్రి, అవ్వా తాతకు ఇద్దరికీ పింఛను రూ. 3000లు ఇస్తానని చెప్పి ఓట్లు దండుకొని ఒక్కరికి మాత్రమే పింఛను ఇస్తున్న అన్నారు ముఖ్యమంత్రి, ఇసుకను ప్రైవేట్ పరం చేసి సామాన్యుడి ఇంటి కలను కల గానే మిగిల్చిన ముఖ్యమంత్రి, 5 లక్షలతో ఇండ్లు కట్టించి అక్క చేతిలో తాళం చెవి పెడతానని చెప్పి మాట తప్పిన ముఖ్యమంత్రి, పోలవరం పూర్తి చేస్తానని చెప్పి రివర్స్ టెండరింగ్ అంటు పోలవరాని ముంచేసిన ముఖ్యమంత్రి, రైతులకు సవంత్సరానికి 12,500 ఇస్తానని చెప్పిరు. 7500 లు మాత్రమే ఇస్తున్న అన్నారు రైతులపై, పంట ఇన్సూరెన్సు నేనే కడతానని చెప్పి తన వాట తీసుకోని రైతులను నట్టేట ముంచిన ముఖ్యమంత్రి అని ఎద్దేవ చేశారు కరెంటు ఛార్జీలు, పెట్రోల్, డీజిల్ మరియు నిత్యావసర ధరలు, ఆఖరికి చెత్త మీద కూడా పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి, ఇలా చెప్పుకుంటు పోతే సామాన్యుడి నడ్డి విరిచేలాగా పన్నులు బాదుతూ ఉందని ఈ ప్రభుత్వం అన్నారు, పెట్టుబడులు లేక, ఆదాయం లేక ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పుల కుప్పలోకి నెట్టి, తన సంపదను మాత్రం పెంచుకుంటూ నారని అన్నారు ముఖ్యమంత్రి మరో మూడు నెల లో ఇంటికి పోక తప్పదని హెచ్చరించిన అంతకు ముందే పార్టీ కార్యాలయంలో మానిఫెస్టో అమలు లో 85% విఫలమైన జగన్ సర్కార్ సంబంధిత కరపత్రం ద్వారా ప్రజలకు పత్రికా ద్వారా తెలియ పరిచారు. ఈ కార్యక్రములో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు శిరిగి రెడ్డి రాఘవరెడ్డి, చిన్న కృష్ణారెడ్డి, రెడ్డి కరీం, మాజీ ఆరోగ్య కేంద్రం చైర్మన్ జంపాల నర్సింహారెడ్డి కౌన్సిలర్ అజమాతుల్లా, సుబ్బారెడ్డి, కుల్లాయప్ప, ఐటీడీపీ అబ్దుల్ నబి తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను విధుల నుంచి తొలగించాలి : సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ముడుపుల కోసం కక్కుర్తి పడి రాజకీయ అండదండలతో ప్రభుత్వ భూమిని ఆక్రమార్కులకు కట్టబెట్టిన పెనగలూరు తహశీల్దార్ ను విధుల నుంచి తొలగించి న్యాయ విచారణ చేపట్టాలని శనివారం సిపిఐ పెనగలూరు మండల కార్యదర్శి గానుగ పెంట ఆదినారాయణ అద్వర్యం లో రాజంపేట ఆర్డీఓ కార్యాలయం ఇంఛార్జి అధికారిణికి వినతి పత్రం అందజేశారు. మండల పరదిలోని సిద్దవరం గ్రామపంచాయతీలోని 407 సర్వే నెంబర్ లో ఉన్న 10 ఏకరాలు ప్రభుత్వ భూమిని బ్లాక్ పౌండేషన్ భూములను ఆక్రమార్కులకు కట్టబెడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురౌతున్నాయని అనేక మార్లు అధికారులు దృష్టికి తీసుకుపోయిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. చెరువు, కుంట పోరంబోకు, వాగు లు, వంకలు గుట్టలు ఏటి పోరంబోకు ఏ ఒక్కటి వద లకుండా భూ కబ్జాదారుల కు కట్టబెడుతున్నా పై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణం అన్నారు. ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలకు ప్రభుత్వ బంజరు భూములు లేకుండా కబ్జాదారులకు దోచిపెడుతు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమార్కులకు కట్టబెట్టిన ప్రభుత్వ బంజరు భూములను రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాజంపేట ఆర్డీఓ కార్యాల యం వద్ద జనవరి 8 తేదీన నిరాహార దీక్షలు చేపడతామన్నారు.సిపిఐ సభ్యులు ఈరి లక్ష్మీనారా యణ, బీదం రాజశేఖర్, రేవూరి శంకరయ్య, ఈరి సుబ్బరాయుడు,విజయ భాస్కర్, పందికాల రామయ్య, హరిబాబు, గోపాలయ్య, సుబ్బరాయుడు వినతి పత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

### వైవీయూ నెల్లూరు కె.వి.ఆర్. సైంటిఫిక్ సర్వీసెస్ సంస్థతో ఎంవోయూ

విశాలాంధ్ర-కడప వైవీయూ : వేగవంతమైన, సురక్షితమైన, బహుళ ప్రయోజన పోర్టల్ కోసం నెల్లూరు కె.వి.ఆర్. సైంటిఫిక్ సర్వీసెస్ (కె.వి.ఆర్.ఎస్.ఎస్), నెల్లూరు, యోగి వేమన విశ్వవిద్యాలయం మధ్య అవగాహన ఒప్పందం (ఎంవోయూ) జరిగింది. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్ సమక్షంలో నెల్లూరు లోని కెవిఆర్ సైంటిఫిక్ సర్వీస్ శ్రీ కంభం వెంకటేశ్వర్లు, ఇంచార్జ్ రిజిస్ట్రార్ , ప్రిన్సిపాల్ ఎస్. రఘునాథ రెడ్డి ఒప్పంద పత్రాలు పై సంతకాలు చేశారు. వైస్-ఛాన్సలర్ ఆచార్య సుధాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉన్నత విద్యా సంస్థలకు, భారతదేశంలోని ఇతర ప్రాంతాలకు బహుళ ప్రయోజన వెబ్ పోర్టల్‌ను అందించడానికి వై వి యు మధ్యవర్తిత్వంతో నెల్లూరులోని కెవిఆర్ఎస్ ఎస్ సంస్థ సేవలందిస్తుందన్నారు. ఉన్నత విద్యా సంస్థలకు వెబ్ పోర్టల్‌లో విభిన్న ఫీచర్లను అందించడానికి విశ్వవిద్యాలయం ఏజెన్సీగా పని చేస్తుందన్నారు. ఈ సదుపాయం ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఇటీవలి పరిణామాలను తెలుసుకోవడానికి, వివిధ విద్యా మరియు పరిశోధన కార్యక్రమాలు, ప్రచురణలు, ప్రాజెక్టులు మొదలైనవి తోటివారికి అవగాహనను కల్పిస్తాయ న్నారు. న్యాక్, ఎన్ఐఆర్ ఎఫ్ ర్యాంకింగ్ వంటి సమాచారం , విద్యార్థుల ఉద్యోగ నియామకాలను ప్రోత్సహించడానికి ప్రయోజనకరంగా ఉంటుంది. సంస్థల మధ్య పరిశోధన సహకారం పెరుగుతుం దన్నారు. ఎం ఓ యు కుదరడానికి కృషిచేసిన వై వి యు నెట్‌వర్కింగ్ సెల్, ఐటి హబ్ డైరెక్టర్ ఆచార్య ఎం.వి.శంకర్‌ను వీసీ అభినందించారు. ఎం ఓ యు ఐదేళ్లపాటు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య ఎన్. ఈశ్వర్‌రెడ్డి, ఇసి మెంబర్ ప్రొఫెసర్ పి.చంద్రమతి శంకర్, ప్లేస్‌మెంట్ సెల్ డాక్టర్ టి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన రమేష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర- రామాపురం : అన్నమయ్య జిల్లా రమేష్ కుమార్ రెడ్డి యువసేన అధ్యక్షుడు కొవ్వూరు దివ్య కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శనివారం రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దివ్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో రాయచోటి నియోజకవర్గం నుంచి తెలుగుదేశం అభ్యర్థిగా ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ని భారీ మెజారిటీతో ప్రజలు గెలిపించాలని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి వెళ్లేయని ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వస్తాయా చంద్రబాబునాయుడుని మల్లి ముఖ్యమంత్రి చేయాలని ఉద్దేశంతో ప్రజలు ఉద్యోగస్తులు పార్టీ కార్యకర్తలు ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. ఈ గ్రామంలో చూసిన టిడిపి పైన ప్రజలు ముగ్గు చూపుతున్నారని 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గంలోనూ రాష్ట్రంలోనూ తెలుగుదేశం జెండా ఎగురవేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి డిమాండ్లను పరిష్కరించాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి అంగన్ వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో అంగన్ వాడీ కార్యకర్తలు హెల్పర్స్ చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరం వద్ద శనివారం వెళ్లి నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చర్చల పేరుతో బెదిరింపులకు దిగడం శోచనీయమన్నారు. అంగన్ వాడీలు కొత్త కోర్కెలు ఏమీ అడగలేదు, ఎన్నికల ప్రచారంలో భాగంగా జగన్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. రాజకీయ ప్రతిష్ట కోల్పోయాక సమ్మె విరమింప చేసిన ప్రయోజనం ఉండదన్నారు. 19 రోజులుగా అంగన్ వాడి వర్కర్స్ హెల్పర్స్ రోడ్డెక్కి హామీలు అమలు చేయాలని కోరుతుంటే ప్రభుత్వం స్పందించక పోవడం దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చరిత్ర నుండి పాఠాలు నేర్చుకోక పోతే వైసిపి ప్రభుత్వానికి శంకరగిరి మాన్యాలు తప్పవన్నారు. బొక్కసం సునీల్, కస్తూరి దినేష్, కూని చంద్రయ్య, మండ్ల అమర్ నాథ్,బత్తల శివ తదితరులు పంతగాని నరసింహప్రసాద్ వెంట పాల్గొన్నారు.

## కంది రైతులను ఆదుకోవాలి: కాంగ్రెస్

విశాలాంధ్ర-పులివెందుల: ఈ ఏడాది కంది సాగుచేసి ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ పులివెందుల సమన్వయ కమిటీ సభ్యుడు కేతిరెడ్డి తిరు పాల్‌రెడ్డి కోరారు. వేముల మండ లం వి కొత్తపల్లె గ్రామంలో సాగు చేసిన రైతు ఈశ్వరరెడ్డితో పాటు ఆయన శనివారం కందిపంటను పరిశీలించారు. ఈ సందర్భంగా తిరుపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఈ దఫా ఏ పంట వేసినా ప్రకృతి అనుకూలించ లేదన్నారు. ప్రస్తుతం సాగులో ఉన్న కందిపంటకు మబ్బుల తాకిడి ఎక్కువకావడంతో దిగుబడి గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు. ఎన్నో ఆశలు నింపుకుని సాగు చేసిన కందిపంట ప్రకృతి వైపరీత్యాలకు దెబ్బతినడం బాధిస్తుందన్నారు. ఈ విషయాన్ని తాను కాంగ్రెస్‌పార్టీ తరుపున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని తిరుపల్‌రెడ్డి వెల్లడించారు.

## శ్రీరాముడు సకలగుణాభి రాముడు

విశాలాంధ్ర-వేంపల్లె: శ్రీరాముడు అందరివాడు, సకలగుణాభి రాముడని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో అయోధ్య అక్షింతల ఊరేగింపు శనివారం వేంపల్లెలో అంగరంగ వైభవంగా జరిగింది. తులసిరెడ్డి మాట్లాడు తూ మహావిష్ణువు దశవతారాల్లో 7వ అవతారం రామవతారం అన్నారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం త్రేతాయుగంలో మహా విష్ణువు శ్రీరాముడు, ఆదిశేషుడు, లక్ష్మణుడు, శంఖుచక్రాలు భరత శత్రుజ్ఞులుగా, శ్రీమహాలక్ష్మి సీతగా అవతరించారన్నారు. ఆదర్శ ప్రాయుడైన మానవుడు ఎలా ఉండాలో శ్రీరాముడు సమాజా నికి చూపించాడన్నారు. పితృవాక్య పరిపాలకుడు, ఏకపత్నీవ్ర తుడు, ధర్మానికి ప్రతిరూపంగా, శ్రీరామ చంద్రుడు రాణించారన్నారు.

## ఎస్టీయు క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ఎస్టీయు కడప నగర శాఖ ఆధ్వ ర్యంలో ఎస్టీయు క్యాలెండర్-2024 ఎస్టీయు జిల్లా అధ్యక్ష/ప్రధాన కార్యదర్శులు రమణ రెడ్డి/ వెంకట సుబ్బయ్య నగర పాలక నగరపాలక ఉన్నత పాఠశాల మెయిన్ నందు ఆవిష్కరించారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతు ఎస్టీయూ రూపొందించిన కాలమని అందరికీ ఎంతో ఉపయోగపడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి ఇలియస్ బాషా, రాష్ట్ర మునిసిపల్ కన్వీనర్ ట్.రవిశంకర్ రెడ్డి, ఎస్టీయు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పద్మాకర్, రీజినల్ కన్వీనర్ అబ్దుల్ వాజీద్, నగర అధ్యక్షులు సాదిక్ అలీ,ఆర్థిక కార్యదర్శి అస్లాం మరియు జిల్లా నాయకులు దామోదర్, ఆకెపాటి శ్రీనివాసులరెడ్డి, రామ్మోహన్ అనిల్, రాజగోపాల్, సత్తార్, ప్రవీణ్, కరీముల్లా, జుబైర్ మరియు నగర పాలక ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

# వినియోగదారులు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించాలి

విశాలాంధ్ర -మైలవరం : భారత్ గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఈకేవైసీ ని జమ్మలమడుగు లోని శ్రీ లక్ష్మి ఏజెన్సీ కార్యాలయం లో సంప్రదించి చేయించుకోవాలని శ్రీ లక్ష్మి గ్యాస్ ఏజెన్సీవారు ఒక ప్రకటనలో తెలిపారు. భారత్ గ్యాస్ వినియోగదారులు ఈకేవైసీ చేపియడానికి ఎలాంటి చివరి తేదీని నిర్ధారించలేదని అన్నారు. కాబట్టి వినియోగదారులు వారికి అనుకూలమైన సమయంలో జమ్మలమడుగు భారత్ గ్యాస్ కార్యాలయంలో సంప్రదించి ఈకేవైసీ పూర్తి చేయాలనీ కోరారు. ఈకేవైసీ చేయకుంటే కనెక్షన్ రద్దు చేయడంలాంటి చర్యలు తీసుకోమని హామీ ఇచ్చారు. కానీ ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని పేర్కొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ :ఏఐటీయూసీ

విశాలాంధ్ర - మైదుకూరు : జనవరి 3న జరిగే మున్సిపల్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని మైదుకూరు పాత మున్సిపల్ ఆఫీసు నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియూసి జిల్లా కార్యదర్శి పి. శ్రీరాము లు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఎ.వి. శివరామ్ లు మాట్లాడు తూ మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని, అంతవరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు సంబంధించి జీవో నెంబర్ 30 సవరించి స్కిల్,అన్ స్కిల్,సెమీ స్కిల్ వేతనాలు పెంచాలని, డ్రైవర్లకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్లకి ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే పార్క్ వర్కర్స్,స్కూల్ స్వీపర్లకు తదితరులకు హెల్త్ అలవెన్స్ అందివ్వాలని, కనీస వేతనాలు 26వేల రూపాయలు చెల్లించాలని, కరోనా విపత్తులో పనిచేసే మరణించిన కార్మికుల కుటుంబాలకు 50 లక్షల రూపాయలు చెల్లించాలని, పర్మినెంట్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవుల వేతనం విడు దల చేయాలని, జిపి ఎఫ్ ఖాతాలు తెరవా లని, టైం స్కేల్ వర్కర్ల ను రెగ్యులరైజ్ చేయా లని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్లకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 30 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, క్లాప్ డ్రైవర్లకు కనీస వేతనం 18,500 సాంఘిక భద్రత కల్పించాలని ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికి సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగించాలని 62 సంవత్సరాలు నుండి రిటైర్మెంట్ అయిన ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు చెల్లించాలని తదితర డిమాండ్లపై సమ్మె నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.కే.యం.యు నాయకు లు ఎస్. షావలి, మైదుకూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి వెంకట సుబ్బయ్య, అధ్యక్షులు గవ్వల వెంకటసుబ్బయ్య మైదు కూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆదినారాయణ, బండి రాజా, దాసరి సతీష్, సాయి, కళ్యాణ్, మహేంద్ర, హరి, కుమార్, సత్యరాజ్, బాలు, జర్మీయ, చెంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమ్మెకు బత్యాల సంఘీభావం

విశాలాంధ్ర-సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండు పల్లిలో సమస్యల పరిష్కారం కోసం సుండుపల్లి, వీరబల్లి మండలాల అంగ న్వాడీ కార్యకర్తలు,ఆయాలు చేపట్టిన సమ్మెకు శనివారం మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారికి న్యాయ పరంగా పరిష్కరించాల్సిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు కనీస వేతనాలు రూ 26000 లకి పెం చాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీని అమలు చేయాలని మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి. మినీ వర్కర్లకు ప్రమోషన్లను ఇవ్వాలని ఐ.సి. డి.యస్ కు బడ్జెట్ పెంచాలి. ప్రీ స్కూల్ను బలోపేతం చేయాలని హెల్పర్ల ప్రమోషన్లో నిబంధనలు రూపొం దించాలి. ప్రమోషన్ వయస్సు 50 సం.లకి పెంచాలని సర్వీస్ లో ఉండి చనిపోయిన వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, భీమా ఇవ్వాలి. వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలి. గ్యాసు ను ప్రభుత్వమే సరఫరా చేయాలని లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలి. ఎస్ఆర్ఎసు రద్దు చేయాలని 2017 టిఏ బిల్లులు, ఇతర బకాయి బిల్లుల్ని వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మీలో ఎవరైనా ముందుకు వస్తే వెంటనే న్యాయస్థానాన్ని ఆశ్రయించి తన సొంత ఖర్చులతో చర్యలు చేపట్టి మీకు తొందరగా న్యాయం జరిగే చూస్తానని హామీ ఇచ్చారు. వైసీపీ వారు చేయని పక్షంలో 2024లో వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని తప్పనిసరిగా మీరు అడుగుతున్న డిమాండ్లను ఒకటి రెండు తప్ప మిగతావన్నీ నెరవేరుస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షుడు తరిగొపుల లక్ష్మీనారాయణ పలు న్యాయ పరమైన చూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు టి యన్ ఎస్ యఫ్ రాష్ట్ర నాయకులు రామమోహన్, దామోదర్ నాయుడు, సుబ్బరము,శివ కుమార్ నాయుడు,మేకల మహబూబ్ భాష,మాజీ ఎంపీటీసీ బాలాజీ నాయక్,భాషా, అఫ్రీద్,జనసేన పార్టీల నాయకులు విరామహిళ రెడ్డిరాణి, శ్రీనివాసులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంప్రదాయం ఉట్టిపడేలా శోభాయాత్ర



విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దోటం రంగనాథ స్వామి అలయం దగ్గర నుండి సిద్దవటం బద్వేల్ ప్రధాన రహదారి మీదుగా జంగాల పల్లి గ్రామపం చాయతీ కమ్మ పాలెం ఆంజనేయ స్వామి గుడి వరకు సమరసత సేవ ఫౌండేషన్ మండల హిందూ సమ్మేళనం తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా శోభ యాత్ర వైభవంగా జరిగింది. వాయిద్యాల సమ్మేళనం మధ్య శ్రీశ్రీశ్రీ పూజనీయ వీర శివకుమార్, శ్రీశ్రీశ్రీ విరిజానంద స్వాములకు దారి పొడవున వివిధ రకాల పూలతో స్వాగతం పలుకుతూ శోభయాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో జై శ్రీరామ్ అంటూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు పీఠాధిపతులకు కమ్మ పాలెం యువ నాయకులు దారపునేని రాజనాయుడు, రాజం పేట నియోజకవర్గ యువ నాయకులు అతి కారి దినేష్ పీఠాధిపతులకు శాలువలతో సత్కరించి గజ మాలలు వేశారు. వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలు ఘనంగా ఏర్పాటు చేశారు. హిందూ ధర్మము సంస్కృతి జీవన విలువల ప్రచారము దేవాల య కేంద్రంగా భజన మండలి భజన సామూహిక హారతి ధార్మిక ప్రసంగాలు బాల వికాస కేంద్రాలు ఇంటింటికి ధర్మ ప్రచారము విద్యార్థుల్లో యువకుల్లో జీవన విలువలు పట్ల అవగాహన కలిగించే కార్యక్రమాలు పీఠాధిపతులు తెలియజేశారు ప్రతి ఒక్కరూ నిజమైన తెలుగువారి పండగ జనవరి 22న అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవ రోజున ప్రతి ఒక్కరు హిందూ సాంప్రదాయ పద్ధతిలో మీ గ్రామాల్లో గుడికి వెళ్లి ఐదు రకాల దీపారాధన చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమర సత సేవ ఫౌండేషన్ కన్వీనర్ వెంకటేష్ సంఘ పెద్దలు బలరామకృష్ణ, సిద్దవటం మండల కన్వీనర్ నరసిం హులు, ధర్మ ప్రచార కమిటీ సభ్యులు వెంకటరమణ బజాజ్ షోరూం అధినేత అయ్యప్ప, సిద్దవటం సర్పంచ్ ప్రతినిధి బి ఓబులయ్య నాగభూషణం, కే రాజేష్ ఎం నాగరాజు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు.

## చదువుతో పాటు ఆరోగ్యానికీ ప్రాధాన్యం

విశాలాంధ్ర-రాజంపేట : తమ విద్యా సంస్థలో చదువుతోపాటు విద్యార్థుల ఆరోగ్యం పట్ల కూడా ప్రాధాన్యతనిస్తామని ఆర్.ఎస్ రోడ్డు లో గల శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి తెలియజేశారు. శనివారం పాఠశాలలో విద్యార్థులకు యోగ పోటీలు నిర్వహించా రు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లా డుతూ ఏ.జి.ఎం రమణయ్య ఆధ్వర్యంలో తమ పాఠశాలలో విద్యుత్ తో పాటు ఆరోగ్యం, మానసిక వికాసం వంటి అం శాల పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుందని తెలిపారు. ఇందుకోసం తమ పాఠశాలలో యోగా, కరాటే, డ్యాన్స్ వంటి వ్యాయామానికి ప్రాధాన్యతనిచ్చే అంశాలలో కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. అనంతరం యోగా పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించినవారికి బహుమతులు అందజేశా రు. ఈ కార్యక్రమంలో ప్రముఖ యోగా గురువు టీ.రెడ్డెయ్య, వైస్ ప్రిన్సిపాల్ అనూష, ప్రైమరీ ఇన్చార్జి కస్తూరిబాయి, డీన్ వెంకటసుబ్బయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు చంద్ర, శాబు పాల్గొన్నారు.

# 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని హజ్రత్ ఆయేషా కళాశాల ప్రాంగణంలో ఖున్ కా రిష్తా వారు నిర్వహించిన రక్తదాన అవగాహనా మరియు ఖున్ కా రిష్తా 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కడప నాయకులు సయ్యద్ సలావుద్దీన్. ఈ కార్యక్రమంలో వారు స్టూడెంట్స్ ను ఉద్దేశించి మాట్లాడుతు సమాజంలో చాల మంది రోగులకు రక్తం లేక చనిపోవడం జరుగుతున్నది. ఈ పరిస్థితిని అడ్డుకోవా లంటే మనమందరం ముందుకు వచ్చి రక్తదానం చేయవల్సిన అవసరం ఉన్నది,మన కడప జిల్లాలో కే.కే.ఆర్ ఛైర్మన్ తారిఖ్ అలీ రక్తదాన శిబిరాలు, అత్యవసర సమయాల్లో రక్తదాతలను సమకూర్చడంలో చాలా అద్భుతంగా పని చేస్తున్నారు. వీరికి మన వంతు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. అనంతరం కే.కే.ఆర్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఖున్ కా రిష్తా ట్రస్ట్ ఛైర్మన్ యం.తారిఖ్ అలీ విద్యార్థినులకు రక్తదాన అవగాహన కల్పించారు. అలాగే రక్తదానం చేసే ప్రతి యువతి యువకునికి కృతజ్ఞతలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నజిముద్దీన్, డాక్టర్ హిదాయతుల్లా, అయేషా కళాశాల కరస్పాండెంట్ సుల్తాన్,కౌశాధికరి యాసిన్, ఇంతియాజ్, రెహ్మాన్, సత్తార్, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## బలిజలు ఏ రాజకీయ పార్టీలకు అనుబంధం కాదు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బలిజలు ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాదని బలిజలను బలిజ సంఘం కులస్తులుగా నే చూడా లని శ్రీకృష్ణదేవరాయల చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి కనుపూరు కృష్ణమూర్తి తెలిపారు. వైయస్సార్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు రాయలసీమ జిల్లాలలో బలిజలకు అన్ని రంగాలలో అన్యాయం జరుగుతున్నద న్నారు.రాజకీయ పార్టీ లు బలిజలకు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వకుండా మోసం చేశాయని ఆవేదన వ్యక్తం పరిచారు బలిజలను బీసీ జాబితా నుండి తొలగించి విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో బలిజల ఎదుగుదలకు అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. రాజకీయ పార్టీలు బలిజల పట్ల బాధ్యత వహించి, బలిజ కులస్తులందరికీ ఈ విషయాన్ని గుర్తించేలా చేయాలని ఆయన కోరారు. బలిజ కులస్తులు రాజకీయ పార్టీలో ఉన్నారని ఏ ఒక్క రాజకీయ పార్టీకి బలిజలు వ్యతిరేకం కాదని, అలాగే అనుకూలము కాదని విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మాట్లాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

## డ్రైనేజీ కాలువ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-చెన్నూరు : ప్రజలు అసౌకర్యానికి గురికాకుండా ఉండేందుకు అరుంధతి నగర్ లో డ్రైనేజీ కాల్వపనులు చేపడుతున్నట్లు ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ పేర్కొన్నారు. కమలాపురం శాసనసభ్యులు పోచం రెడ్డి రవీంద్ర నాథ్ రెడ్డి ఆదేశాల మేరకు చెన్నూరు కొత్త గాంధీ నగర్ డ్రైనేజీ ప్రధాన కాలువ పనులను కాంట్రాక్టర్ నీలం వెంకటసుబ్బారెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పెడబల్లె జయభారత్ రెడ్డి పనులు ప్రారంభించేందుకు కొలతలు క్లీనింగు వగైరా పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీ అవినాష్ రెడ్డి నిధులనుండి 45 లక్షల రూపాయలతో రాజుల కాలనీ వద్ద నుండి, సరస్వతి నగర్, లక్ష్మీ నగర్, యానాది కాలని, గాంధీనగర్ ల మీదుగా బెస్త కాలనీ ప్రధాన డ్రైనేజీ కి కలపడం జరుగుతుందన్నారు. ఇప్పటికే టెండర్ పూర్తయి టెండర్ను నీలం వెంకటసుబ్బారెడ్డి దక్కించుకోవడం జరిగిందన్నారు. ఆయన ఈ పనులను చేపట్టి, త్వరలోనే పనులు పూర్తి చేసి తద్వారా ప్రజల డ్రైనేజీ సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ప్రధాన డ్రైనేజీ లేకపోవడంతో ఇక్కడ ప్రజలు డ్రైనేజీ నీళ్లు పోక ఇంటిముందు అటు వర్షపు నీరు, ఇటు డ్రైనేజీ నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు చంద్ర , బాబు పాల్గొన్నారు.

## ప్రజల్లో మంచి గుర్తింపు పొందిన పత్రిక విశాలాంధ్ర: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-చెన్నూరు : ప్రజల్లో మరియు బడుగు బలహీన వర్గాల్లో మంచి గుర్తింపు పొందిన పత్రిక మన విశాలాంధ్ర దినపత్రిక అని కమలాపురం ఎమ్మెల్యే పోచమరెడ్డి రవీంద్ర నాథ్రెడ్డి అన్నారు. శనివారం 2024 సంవత్సరపు నూతన క్యాలెండర్ను ఆయన స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వాస్తవాలను గుర్తించి నిజాలను నిర్భయంగా రాస్తుందని పేదలకు అండగా ఉన్న పత్రిక ఏదంటే అది విశాలాంధ్ర పత్రిక అన్నారు. రాజకీయంగా, సామాజి కంగా వార్తలను అందించడంలో విశాలాంధ్ర పత్రిక పేరు ప్రఖ్యాతలు సాధించిందన్నారు. ముందు ముందు మరింత అభివృద్ధి చెంది అందరి మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ఆవిష్కరణలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ జీవన్ భాస్కర్రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్యాదవ్, బీసీ యువ నాయకులు నిత్యపూజయ్య, వార్డుమెంబర్ మహేశ్వర్రెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

# వైసిపి పాలనలో అభివృద్ధి జీరో: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైసిపి అధికారం లో అభివృద్ధి జీరో అని శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. నగరంలోని 4 వ డివిజన్, శాంతి నగర్ లో కడప నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డప్ప గారి మాధవి ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని శనివారం టిడిపి, జనసేన నాయకులు కలిసి నిర్వహిం చగ, స్థానిక మహి ళలు రోడ్లు, మురుగు కాలువలు ఏర్పాటు కాలేదని, మురుగునీరు రోడ్లపై చేరిన ఎవ్వరు పట్టించు కోవడంలేదని, ఎన్నికల ముందు వచ్చి, గెలిచి కనీసం త్రాగునీటికి ఇబ్బందులు పడాల్సి వస్తుందని శ్రీనివాస రెడ్డి, సుంకర శ్రీనివాస్ ఎదుట సమస్యలను వెళ్ళ గక్కారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నమ్మి ప్రజలు ఓట్లు వేస్తే, గెలిచిన అంజాద్ భాష నాలుగున్నర ఏండ్ల కాలంలో ప్రజా సమస్యలు ఆయనకు పట్టలేదని చెప్పారు. నగర మేయర్ ప్రాతినిధ్యం వహించిన డివిజన్లోనే సమస్యలు పరిష్కారం కాకపోతే, ఇతర డివిజన్లో పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పకనే తెలుస్తుందన్నారు. ప్రజా సంక్షేమం ఈ ప్రభుత్వానికి పట్టలేదని, గెలిచిన ఎమ్మెల్యేకు ప్రజా సమస్యలు పరిష్కరించే తీరుబాటు లేదని, రోడ్డుపై నిలిచిన మురుగును చూ పిస్తూ నిప్పులు చెరిగారు. అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవడం తప్ప, చేసింది ఏమీ లేదన్నా రు. టిడిపి అధికారం లోకి రాగానే దగ్గరుండి వసతులు సమకూరు స్తామని స్థానికులకు ఆయన హామీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లా జనసేన సమన్వయకర్త సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎన్నికల్లో టిడిపి, జన సేనలను గెలిపించాలని ఆయన కోరారు. కడప నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రెడ్డప్ప గారి మాధవి మాట్లాడుతూ ఈ ప్రభుత్వ నిరంకుశ పాలనతో విసిగి, వేసారి ఉన్న ప్రజలు చంద్రబాబు పాలనను కోరుకుంటున్నారని చెప్పారు. అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే చంద్రబాబుకు పట్టం, కట్టక తప్పదన్నారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఆదరించి, గెలిపిస్తే సమస్యలు లేని నగరంగా తీర్చి దిద్దుతానని ఆమె మహిళలను కోరారు. ముందుగా డివిజన్లో కలియతిరిగి, బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేసి, మేనిఫెస్టో లబ్ధిని స్థానికులకు విడమరచి చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు శివ కొండారెడ్డి, మీనాక్షి, పార్వతి, సుధీర్, స్థానిక నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమ్మెని జయప్రదం చేయండి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-బద్వేల్ : మున్సిపల్ కార్మికుల సమస్య ల పరిష్కారంకై జనవరి మూడో తారీఖున జరగబోయే సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు మల్లికార్జున ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ బద్వేల్ పట్టణంలోని నాలుగు రోడ్లు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటి యుసి ఏరియా ప్రధాన కార్యదర్శి పీవీ రమణ సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజులు మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అలాగే అధికారంలోకి రాకముందు జగన్మోహన్ రెడ్డి గారు ఇచ్చిన హామీలు అసెంబ్లీ సాక్షిగా చేసిన హామీలు నిలబెట్టకుండా ఈరోజు కాలయాపన చేస్తున్నాడని అలాగే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుమేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వమని ఎన్నిసార్లు వాపోయిన ఇంతవరకు కూడా అమలు చేయలేదని అన్నారు అలాగే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు జనవరి మూడో తారీఖున జరగబోయే సమ్మె ను కూడా పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి అని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి అధికారం లోకి రావాలని కార్మికులకు మరియు ఉద్యోగులకి ప్రజలకి ఇష్టమొచ్చిన రీతిలో హామీలు ఇచ్చి కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నాడని ఇది కేంద్ర ప్రభుత్వానికి తగదని వారు హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పి బాలు, ఏఐటియుసి పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్, మున్సిపల్ యూనియన్ నాయకులు జెవి రమణ, దేవా, నరసింహులు, శ్రీనివాసరాజు, వెంకట్రెడ్డి, శ్రీను, సునీల్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

# పులివెందుల అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమే

### బిటెక్ రవికి వైసీపీ నేతల సవాల్

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ప్రాంత అభివృద్ధిపై ఎప్పుడైనా ఎక్కడైనా బహిరంగ చర్చకు సిద్ధమేనని మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవికి వైసీపీ నేతలు సవాల్ విసిరారు. పులివెందుల పట్టణం వైసీపీ మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్రెడ్డి స్వగృహంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ పులివెం దుల ప్రాంతంలో అప్పటి దివంగతనేత, సమైక్యాంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి నుంచి ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ వరకు కోట్లాది రూపా యలతో అభివృద్ధి కళ్లకుగట్టినట్లు కనిపిస్తున్నా బిటెక్ రవికి కనిపించకపోవడం దురదృష్టకరమన్నారు. దివం గతనేత వైఎస్ రాజశేఖర్రెడ్డి ప్రత్యేక చొరవతోనే నేడు పులివెందుల ప్రాంతంలో కృష్ణాజలాలు వచ్చాయన్నారు. వైయస్సార్ హయాంలో గండికోట ప్రాజెక్టు 95శాతం పనులు పూర్తయ్యాయన్నారు. మిగిలిన పెండింగ్ పనులను పూర్తిచేసేందుకు చంద్రబాబు మూడేళ్ల కాలం పట్టిందన్నారు. అలాగే జగన్ ముఖ్యమంత్రి అయ్యాక చిత్రావతిలో 10టిఎంసీలు, గండికోటలో 24టింఎసీల కృష్ణాజలాలు రప్పించా రన్నారు. ముఖ్యమంత్రి జగన్ పాలనలో కోట్లాదిరూపాయల వ్యయంతో పులివెందుల నలుదిశలా అభివృద్ధి చెందిందన్నారు. వైఎస్ కుటుంబ సభ్యుల తరహాలో అభివృద్ధి చేయడానికి చంద్రబాబు, బిటెక్ రవి తరంసరిపో దన్నారు. అన్నిటికంటే ముఖ్యంగా పులివెందుల ప్రాంతంలో ఫ్యాక్షన్ను రూపుమాపింది వైఎస్ కుటుంబమే అన్నారు. బిటెక్ రవికి వివిధ రకాల వ్యసనాలు ఉన్నాయని, వారి నుంచే ప్రాణహాని ఉం టుందన్నారు. కేవలం టిడిపి ఉనికిని కాపాడుకునేం దుకు బిటెక్ రవి అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆరో పించారు. ఇకమీదట ఇలాంటి అసంబద్ధ ప్రకటనలు చేయడం బిటెక్ రవి మానుకుంటే మంచిదని వారు హితవు పలికారు. లేదంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు. విలేకరుల సమావే శంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, పౌర సరఫరాశాఖ డైరెక్టరు హాలు గంగాధరరెడ్డి, కౌన్సిలర్ పార్నపల్లె కిశోర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత దంత వైద్య శిబిరం

విశాలాంధ్ర-అట్లూరు : అట్లూరు మండలం తంబల గొంది గ్రామ పంచాయతీ సోమేశ్వ పురం హై స్కూల్లో నేడు ఆదివారం డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు ముని రెడ్డి తెలిపారు. శనివారం విశాలాంధ్ర విలేకరితో మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ వైద్య శిబిరం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తారు. వైద్య శిబిరంలో చిన్న పిల్ల వైద్యులు దంత వైద్యులు జనరల్ సర్జరీ ఎముకలు కీళ్ల వైద్యులు ఫిజియోథెరపిస్ట్ డాక్టర్లు పాల్గొంటారని ఈ శిబిరంలో ఉచిత కన్సల్టేషన్ ఉచిత బిపి పరీక్షలతో పాటు మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయనున్నారని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప తిరుపతి జాతీయ రహదారిలోని సిద్ధపటం మండలం కనుమలో పల్లెలోని ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు కొందరు కబ్జాదారులు సిద్ధమయ్యారు. కనుమలోపల్లి ఆంజనేయ స్వామి గుడి సమీపంలో సర్వే నెంబర్ 4 లో సుమారు 80 సెంట్ల భూమిని స్వామివారి ముసుగులో భూమిని కబ్జా చేసి భూమిని చదును చేశారు. స్థానిక రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో కబ్జాదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా రు. ఆక్కడ కోటి రూపాయలు పైగానే విక్రయించే ఈ భూమిలో కొన్ని రోజులుగా చదును చేస్తున్న రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తూ ఉన్నారని ఇందులో వారికి కూడా భాగస్వామ్యం ఉంటుందేమోనని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సిద్ధవటం మండలంలో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని ఆరోపణ వినిపిస్తున్నాయి, ఇందుకు సంబం ధించిన ఉన్నతాధికారులు కూడా విచారణ చేస్తున్న క్షేత్రస్థాయిలో మాత్రం కబ్జాదారులకు ఎవరు అడ్డు చెప్పడం లేదని వ్యాఖ్యానిస్తున్నారు.

## రసూల్కు అభినందనలు వెల్లువ

విశాలాంధ్ర-పులివెందుల: దూదేకుల సంఘం చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన ఓతూరు రసూల్కు అభినందనలు వెల్లువయ్యాయి. వైసీపీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న రసూల్కు రాష్ట్రస్థాయిలో కూడా విశిష్ట సేవలు వినియోగించేందుకు వైసీపీ అధిష్టా నం రాష్ట్రస్థాయి పదవి అప్పగించారు. ఈ క్రమంలో స్థానిక ఆర్అండ్బి అతిథిగృహం లో శనివారం పట్టణ పరిధిలోని యర్రగుడి పల్లె వైసీపీ నాయకులు కోళ్ల భాస్కర్, సూరి, ఖగేశ్వర్ రసూల్ను ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో రసూల్ మరెన్నో ఉన్నతస్థాయి పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు.

## దళిత గ్రామాలలో మౌలిక వసతులు కల్పించండి

ఎంఎస్ పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్

**విశాలాంధ్ర-పీలేరు:** పీలేరు తాహసిల్దార్ ధనంజయులు అధ్యక్షతన పీలేరు మండలం,ముడుపులవేముల గ్రామం విద్యానగర్ లో శనివారం ఉదయం సివిల్స్ రైట్స్ డే నిర్వహించారు.ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య కమిటీ జీవో ప్రకారం ప్రతి నెల చివరన దళిత గ్రామాల్లో సివిల్స్ రైన్స్ డే నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే నేడుఈ సమావేశం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. దళితుల ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా ఎవరైనా ప్రవర్తించి కులం పేరుతో దూషించిన దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, సమాజంలో మానవులంతా ఒక్కటేనని కులమత తారతమ్యాలు లేకుండా జీవించాలన్నారు దళితుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అర్హులైన వారు ఆ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎం ఎస్ పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇంకా అర్హులైన వారు డప్పు కళాకారులు పింఛను హౌసింగ్ ఇండ్లకు నోచుకోలేదని, గద్దికుంటపల్లి లో పురాతనం నుండి స్మశాన వాటిక ఉంది దానిని ప్రభుత్వ రికార్డులలో నమోదు చేయాలన్నారు మడుపుల వేముల గ్రామాల్లో స్మశాన వాటిక కు స్థలం చూపియాలని కోరారు. దళితుల అనుభవంలో ఉన్న ప్రభుత్వ భూములకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మురళీమోహన్ రెడ్డి, వెలుగు ఏపీఎం లక్ష్మణ్ రెడ్డి, ఉపాధి పిఓ మహేశ్వర్, అన్ని శాఖల అధికారులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

**విశాలాంధ్ర -రామసముద్రం:** చంద్రబాబుతోని రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయ్ కుమార్ గౌడ్ తెలిపారు. శనివారం మండల కేంద్రమైన రామసముద్రంలో బాబు షూరిటీ భవిష్యత్ కు గ్యారెంటీ లో భాగంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు గ్యారెంటీ పథకాలకు రిజిస్టర్ చేశారు ఈ సందర్భంగా విజయకుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుత వైకాపా ప్రభుత్వంలో అన్ని రంగాలు పూర్తిగా వెనుక పడ్డాయని ఆరోపించారు. సంక్షేమం అభివృద్ధి కుంటుపడ్డాయన్నారు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అధికార మార్పిడి తప్పదని ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును ప్రజలు ఎన్నుకునేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపిమండల ప్రధాన కార్యదర్శి చిన్ను మండల తెలుగు యువత అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి ఐటీడీపీ శ్రీనాథ్ బందిలి శివ జయ కుమార్ శ్రీకాంత్ శివ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## మినీ క్యాలెండర్ మాజీ సీఎం చే ప్రారంభించిన పఠాన్ ఖాదర్ ఖాన్

**విశాలాంధ్ర- మదనపల్లి :** తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ప్రతి పక్ష నేత నారా చంద్రబాబు నాయుడు 2024 ఎన్నికలలో మేనిఫెస్టో ప్రకటించడంతో. మాజీ రాష్ట్ర సర్పంచుల సంఘ నాయకులు పటాన్ ఖాదర్ ఖాన్ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనలో భాగంగా, బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ, మినీ క్యాలెండర్ ను ప్రారంభించారు .ఈ సందర్భంగా మాజీ సీఎం చంద్రబాబు నాయుడు పఠాన్ ఖాదర్ ఖాన్ అభినందించారు. రాష్ట్ర రాజకీయాలలో యువత పాత్ర ముఖ్యమని యువత రాజకీయాల రాణించాలని కోరారు.

## ఆశాలను తక్కువ చేసి మాట్లాడితే సహించేదిలేదు

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

**విశాలాంధ్ర-మదనపల్లి** :ఎన్నో సంవత్సరాలుగా గర్భవతులకు, బాలింతలకు చిన్నపిల్లలకు అనేక వైద్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలను ప్రభు త్వ ఉద్యోగులుగా గుర్తించి ,కనీస వేతనాలు అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబ శివ శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.అనేక సంవత్సరాలుగా కనీస వేతనాలు అమలు చేయకుండా గౌరవ వేతనం అంటూ ఆశాలను అటు పాలక ప్రభుత్వాలు -ఇటు అధి కారులు అగౌర్వ పరుసున్నారని ఆరోపించారు.ఆశా కార్యకర్తలకు ఎలాంటి సదుపాయాలు కల్పించ కుండా ఉద్యోగ భద్రత లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి కేవలం గౌరవ వేతనం 10వేలు ఇస్తూ ఆశాల దగ్గర వెట్టిచాకిరి చేయించు కుంటున్నారని ఆరోపించారు.కనీస వేతనాలు అమలు చేసి ఆశా కార్యకర్తల కుటుంబాలను ఆదు కోవాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఆసుపత్రిల్లో, మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కొంతమంది సిబ్బంది, అధికారులు చులకన భావంతో మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆశా కార్యకర్తలకు అండగా ఉంటాం అంటూ హామీల వర్షం కురిపిస్తూ అధికా రంలోకి వచ్చాక పాలకులు వారి సంక్షే మం గాలికి వదిలేశారని తెలిపారు. కరోనా సమయంలో ఆరోగ్య సిబ్బంది రాత్రి పగలు అనే తేడా లేకుండా వారి ప్రాణాలు ఫణంగా పెట్టి పనిచేశారని దేశంలో మల్లీ కరోనా కేసులో పెరుగుతున్నాతని ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పోతున్నాయని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచా లని కోరారు .ఆశాలకు ప్రభుత్వం ఇచ్చిన మొబైల్స్ సక్ర మంగా పనిచేయడం లేదని కొత్త మొబైల్స్ ప్రభు త్వం ఇవ్వాలని, రద్దు చేసిన సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.అన్నమయ్య జిల్లా అంతటా జనవరి 2వ ఆశా కార్యకర్తల సమ స్యలు పరిష్కరించాలని గౌరవ వేతనం కాదు కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెడికల్ ఆఫీసర్లకు వినతి పత్రాలు అందజేయాలని కోరారు.

## చల్లా ఆధ్వర్యంలో అన్నదానం

**విశాలాంధ్ర- ప్రొద్దుటూరు:** సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీకృష్ణాలయ కమిటీ చైర్మన్ చల్లా రాజగోపాల్ శనివారం మైదుకూరు రోడ్డు అన్వర్ హోల్ దగ్గర అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నం పర బ్రహ్మ స్వరూపమన్నారు.భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేసే విధంగా శక్తిని అందించాలని ఆయన ఆకాంక్షించారు. పేదలకు కడుపు నిండా అన్నం పెట్టాలన్న ఆశయాని కుటుంబ సభ్యుల సహకారంతో అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్ మూడో బోయిన శ్రీనివాస్ యాదవ్, సీతంపల్లి రమణ, జయచంద్ర, నాయి బ్రాహ్మణ శ్రీనివాసులు రామచంద్ర, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 11వ రోజుకు చేరిన అన్నమయ్య జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మె

**విశాలాంధ్ర- రాయచోటి:**సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఉద్యో గులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 20 వ తేదీ నుండి చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి 11 వ రోజుకు చేరింది.మగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు శనివారం సంఘీభావం తెలియజేశారు. తెలుగు దేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే ,రాయచోటి ఇంచార్జి ఆర్ రమేష్ రెడ్డి. ఈ మాట్లాడుతూ ప్రతి పక్షంలో వున్నప్పుడు మన సిఎం పాద యాత్రలో సమగ్ర శిక్ష ఉద్యోగుల కు ఇచ్చిన హామీలను నేరవేర్చాలన్నారు . కానీ 4 సంవత్సరాల 9 నెలలు పూర్తి కావస్తున్నా ఇంత వరకు హామీ నెరవేరలేదు అని , అలాగే సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేసి సమాన పనికి సమాన వేతనం అందజేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల కు షోకాజు నోటీసులు, టర్మినేషన్ లు ఇచ్చి ఉద్యోగుల ను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల కు ఇచ్చిన షోకాజు నోటీసులను,టర్మినేషన్ ఆర్డర్స్ ను మంటలో వేసి దహనం చేశారు.ఈ కార్యక్రమంలోపెద్ద ఎత్తున సమగ్ర శిక్ష ఉద్యోగులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యానగర్ ఎస్సీ కాలనీలో పౌరహక్కుల దినోత్సవం-బాస్

**విశాలాంధ్ర-పీలేరు:**పీలేరు మండలం ,ముడుపుల వేముల పంచాయతీ విద్యానగర్ ఎస్సీ కాలనీ నందు పౌరహక్కుల దినోత్సవం తహసిల్దార్ ధనుంజయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ సర్వేనెంబర్ 404 లో కాలనీవాసులు సంక్రాంతి పండుగ జరుపుకునే కబ్జాగురైన స్థలాన్ని రెవెన్యూ సిబ్బంది సర్వే చేసి హద్దులు చూపించి కాలనీవాసులకు కేటాయించడం జరిగిందని ఈ స్థలంలో విద్యుత్ స్తంభాలు నాటడం జరిగిందని వాటిని తొలగించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. భవిష్యత్తులో బడా బాబులు ఎస్సీ, ఎస్టీలను బెదిరించిన, ఎస్సీల భూములను కబ్జాలు చేసిన ఎంతటి వారైనా ఉపేక్షించకుండా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని వీరు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం కింద విద్యానగర్ కాలనీవాసులకు పనులు కల్పించాలని కోరారు, ఇండ్లకు అనుకొని ఉన్న విద్యుత్ లైన్లను మార్చాలని కోరారు, విద్యానగర్ ఎస్సీ కాలనీకి, వెంకటాద్రి ఇండ్లు కొత్తపేట కు స్మశాన వాటిక లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కావున కాలనీవాసులకు స్మశాన వాటిక కోసం స్థలం కేటాయించాలని వీరు కోరారు. ఎస్సీల భూముల మ్యుటేషన్లను ఆన్లైన్ చేయుటకు సంవత్సరం కాలంగా సంబంధిత విఆర్వో శాంతి కుమార్ రెడ్డి బాధితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాల యాపన చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మురళీమోహన్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ రమణ, వెలుగు ఎపిఎం లక్ష్మణ్ రెడ్డి, సర్పంచ్ రాజేష్ ,సచివాలయ సిబ్బంది, బాస్ నాయకులు ముల్లంగి కృష్ణయ్య, హరినాధ, గురవయ్య, రాష్ట్ర గిరిజన సమైక్య పీలేరు నియోజకవర్గం అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్, ఎం ఎస్ పి నాయకులు గండికోట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిట్స్ విద్యార్థులు ఇంట్రామోరల్స్ పోటీలు

**విశాలాంధ్ర-మదనపల్లి :** మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లి నందు స్పోర్ట్స్ క్లబ్ విద్యార్థులకు ఇంట్రమోరేల్స్ పోటీలను నిర్వహించినారు. ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు. కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల జీవితాలలో ప్రాధాన పాత్ర పోషిస్తాయి అని, క్రీడల వల్ల ఎన్నో లాభాలున్నాయి అని అన్నారు. నిజానికి, విద్యార్థులకు ప్లేగ్రౌండ్ కు అలవాటు చేయడం ఎంతో మంచిది అని, ఆరోగ్యకరంగా విద్యార్థులు ఎదగాలని విద్యార్థులు అనుకుంటే కచ్చితంగా క్రీడలను అలవాటు చేసుకోవాలని అన్నారు. ఎంతో మంది విద్యార్థులు ఒబేసిటీతో బాధపడుతున్నారని . అటువంటి సమస్యలను అధిగమించాలంటే కచ్చితంగా క్రీడలలో పాల్గొనే అలవాటు చేసుకోవాలని అన్నారు. విద్యార్థులు మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఎదిగేందుకు స్పోర్ట్స్ ఉపయోగపడతాయి అని అన్నారు. కలశాల ప్రాంగణం లో విద్యార్థులకు వాలీబాల్, కబ్బడి, బాడ్మింటన్, కరొమ్ విద్యార్థునుల కు త్రో బాల్, కబడ్డీ, చెస్ తదితర పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు, మెడల్స్, ప్రశంసా పత్రాలను నిర్వహించినారు. కార్యక్రమం లో ఫిసికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్, సాక్ కో ఆర్డినేటర్ డాక్టర్ సమీనా తదితరులు పాల్గొన్నారు.

## నేడు గూట్టపాలెం లో ఉచిత వైద్య శిబిరం

**విశాలాంధ్ర-కలికిరి :** కలికిరి మండలంగూట్టపాలెం గ్రామంలో ఉచితంగా మెడికల్ క్యాంపు నిర్వహించ నున్నట్లు యస్ పి యస్ హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ మొహమ్మద్ వసీం, డాక్టర్ సిమ్రాన్ తెలిపారు, ఈ శిబిరం లో సేవే మార్గంగా వారి డాక్టర్స్ బృందం పాల్గొని ఉచిత టెస్టులు, ఉచిత మందులు పంపిణీ చేయబడును అని వారు తెలిపారు ఈ అవకాశాన్ని చుట్టుపక్కల గ్రామ ప్రజలు వినియోగించుకోవాల్సిందిగా సమావేశంలో వారు పేర్కొన్నారు.

## రాష్ట్ర కౌశల్ యోజనలో బసినికొండ విద్యార్థిని ప్రతిభ

**మదనపల్లె-రూరల్ :**విజయవాడ విజ్ఞాన భారతిలో జరిగిన కౌశల్ యోజన-2029 రాష్ట్ర స్థాయిపోస్టర్ ప్రజెంటెషన్లో మదనపల్లె మండలం బసినికొండ జెడ్పీ ఉన్నతపాఠశాల 9వ తరగతి విద్యార్థిని బి.జయశ్రీ 'స్థిరమైన అభివృద్ధికి గ్రీన్'ఎనర్జీ' అనే అంశంపై ఆరవ స్థానం దక్కింది. ఎస్సీఆర్టీటీ డైరెక్టర్ప్రతాపరెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ సామినేని ఉదయభాను చేతుల మీదుగామెమెంటో,రూ.1000 నగదును అందజేశారు. భాస్కరన్ గైడ్ టీచర్వ్యవహరించారు. కార్యక్రమంలో ఇస్రో సైటింస్టు శ్రీనివాసులురెడ్డి, బివి ఎంరాష్ట్ర ఆర్గనైజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. వీరిని పాఠశాలప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## కోడిపందెం రాయుళ్లు అరెస్టు

**విశాలాంధ్ర-మదనపల్లి :**కోడి పందెం ఆడుతున్న తొమ్మిది మంది కోడి పందెం రాయుళ్లను నిమ్మనపల్లి పోలీసులు శనివారం సాయంత్రం అరెస్టుచేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి ఎస్ఐ రామకృష్ణ కథనం మేరకు.. నిమ్మనపల్లి మండలం బండ్లపై గ్రామం వద్ద పెద్ద ఎత్తున కోడి పందెం ఆడుతున్నట్లు ముందస్తు సమాచారం అందిందన్నారు. ఈ మేరకు వెంటనే సిబ్బందితో వెళ్లి కోడి పందెం స్థావరంపై దాడులు నిర్వహించి 9మంది పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకుని, వారి చెంత 2పందెం కోళ్ళు రూ.4,480 నగదు సీజ్ చేసి అరెస్టు చేసామన్నారు

## .. సంక్షేమ పథకాల జాతర

(మొదటి పేజీ తరువాయి) మంత్రిగారు ప్రారంభించడం జరుగుతుంది. ఎందుకు జనవరి 27 నుంచి ఫిబ్రవరి 4వ తేదీ వరకు ముందస్తు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వై.యస్.ఆర్ చేయూత పథకం క్రింద ఫిబ్రవరి 6 నుండి 14వ తేది వరకు స్థానిక శాసనసభ్యుల సమన్వయంతో మండల స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని, మహిళా సంఘాలతో స్టాల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. జనవరి 19న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ: అలాగే సామాజిక న్యాయ ప్రతిరూపం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని జనవరి 19న విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రారంభిస్తారని... ఈ సందర్భంగా మండలాల్లో సిగ్నేచర్ క్యాంపెయిన్ నిర్వహించాలన్నారు. ఎందుకు సంబంధించి జిల్లా స్థాయిలో మారతాను ఫోటో ఎగ్జిబిషన్ సాంస్కృతిక కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించాలని సూచించారు. రాబోయే రెండు నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాలను గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు విజయవంతం చేసే అంశాలపై అధికారులు మనసు పెట్టి పని చేయాలని... ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయా కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా వారితో సమన్వయం చేసుకుని వారి షెడ్యూల్ ప్రకారం... ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని పండుగ వాతావరణంలో కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ డిఆర్డిఏ, డ్వామా పిడి లు సత్యనారాయణ, మద్దిలేటి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల స్పెషల్ అధికారులు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, డిఆర్డిఏ ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## .. వైసీపీ ప్రభుత్వం విఫలం

(మొదటి పేజీ తరువాయి) వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు, వాలంటీర్లు కూడా రోడ్లపై రానున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది లింగాల శివశంకర్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్ జయరామిరెడ్డి, పాలకొండ్రాయిడ్ దేవస్థానం మాజీ చైర్మన్ ఓబుల్ రెడ్డి, బీసీ సెల్ కార్యదర్శి శ్రీనివాసులు, తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, నాయకులు ఇమ్రాన్, మురళి యాదవ్, ఎల్లయ్య యాదవ్, శంకర్ యాదవ్, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, మామిళ్ళ శివ, నాగేంద్ర నాయుడు, శేషయ్య నాయుడు, మహిళా నాయకురాలు స్వర్ణలత, నిర్మల, అరుణ, మాధవి, అమరావతి, మల్లేశ్వరి, ఉమాదేవి,దేవి,కరీమున్నీసా, షేక్. బిబి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రసాద్‌బాబును కలిసిన పలువురు కార్యకర్తలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్‌ను గాలివీడు మండలం ప్యారంపల్లి టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మర్యాదపూర్వ కంగా కలిశారు. గాలివీడు మండల రాజకీయాలపై ప్రసాద్‌బాబుతో నాయకులు, కార్యకర్తలు చర్చించారు.

## టి.సుండుపల్లి టౌన్లో "భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పిలుపుమేరకు "భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాన్ని శనివారం టి.సుండుపల్లి టౌన్లో మండల టిడిపి శ్రేణులు నిర్వహించగా ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు పాల్గొని సుండుపల్లి లోని ప్రజలకు, మహిళలకు తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ తెలుగుదేశం పార్టీ హామీలుగా ఇస్తున్న పథకాలు ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రం, వారి కుటుంబ సభ్యుల పేరుతో రిజిస్ట్రేషన్ చేసిన పత్రాన్ని అందజేసి వివరించారు.అన్నదాత పథకం కింద ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం తల్లికి వందనం పథకం కింద మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15వేల రూపాయలు మహాశక్తి పథకం కింద 18 ఏళ్ల నిండిన స్త్రీకి ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాయలు దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలందరికీ టికెట్లు లేని ప్రయాణం బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండగా నిలుస్తాము ఇంటింటికి మంచినీరు పథకం కింద ప్రతి ఇంటికి కులాయి కనెక్షన్ పూర్ టు రిచ్ ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు పేదలను సంపన్నులను చేస్తాం అంటూ ప్రజలకు వివరించారు.అలాగే 2024లో అధికారంలోకి వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఒక ప్రణాళిక ప్రకారం రాజంపేట పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు.బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ పై ప్రతి ఇంటికి తిరిగి రిజిస్ట్రేషన్ చేసి టిడిపి అధికారంలోకి రాగానే ఇచ్చే పై పథకాలన్నీ అర్హులైన వారు ఆ రిజిస్ట్రేషన్ కార్డు ద్వారా పొందవచ్చని తెలిపారు. అలాగే బత్యాల మండల టిడిపి కుటుంబసభ్యులకి భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించి ప్రజల వద్దకు వెళ్లి వారికి అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు టి యన్ ఎస్ యఫ్ రాష్ట్ర నాయకులు రామమోహన్, దామోదర్ నాయుడు, సుబ్బరము,శివ కుమార్ నాయుడు,మేకల మహబూబ్ భాష,మాజీ ఎంపీటీసీ బాలాజీ నాయక్,భాషా, అఫ్రీద్,జనసేన పార్టీల నాయకులు విరామహిళ రెడ్డిరాణి, శ్రీనివాసులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### అంగన్వాడీలో పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లాలోని వివిధ ఐ.సి.డి.యస్. ప్రాజెక్ట పరిధిలో ఖాళీ గా ఉన్న వివిధ పోస్టుల నియామకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా శిశు సంక్షేమ సాధికారత అధికారిణి డి శశికళ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో అంగన్వాడి కార్యకర్తలు -20, సహాయకురాలు -45 మరియు మినీ అంగన్వాడి కార్యకర్తలు -11 నియామకాల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులకు రెవిన్యూ డివిజన్ల వారిగా తెలిపిన తేదీలల్లో మరియు సమయాల్లో మౌఖిక పరీక్ష నిర్వహించబడునని తెలిపారు. జనవరి 4 వ తేదీన రాయచోటిలోని రెవిన్యూ డివిజనల్ కార్యాలయం, రాజంపేట లోని సబ్ కలెక్టర్ కార్యాలయాలలో మౌఖిక పరీక్ష నిర్వహించడం జరుగుతుంది.అలాగే 5 వ తేదీన మదనపల్లి పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం నందు నిర్వహిస్తారు. ఆయా కేంద్రాలలో ఉదయం 10:30 గంటలకు దరఖాస్తుదారులు హాజరుకావాలని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు వారి యొక్క రెవిన్యూ డివిజన్ కు కేటాయించిన తేదీలలో సూచించిన సమయము, కేటాయించిన ప్రదేశమునకు మౌఖిక పరీక్ష కొరకు వారి యొక్క అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకొని హాజరుకావలసినదిగా కోరడమైనది.

## సమష్టి కృషితో క్రైంరేట్ తగ్గించాం

(మొదటి పేజీ తరువాయి) నాటుసారా, అక్రమ మద్యంపై ఉక్కుపాదం మోపడం, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించడం, గంజాయి పైన కట్టడి వాళ్ళ నేరాలు తగ్గుముఖం పట్టాయని జిల్లా ఎస్.పి తెలియచేశారు. శరీర ఘాత నేరాలలో (బాడిలి అఫెన్సెస్) లో గణనీయమైన తగ్గుదల నమోదయింది. గత ఏడాది 951 కేసులు నమోదు కాగా 2023 లో 681 కేసులు నమోదయ్యి 29 శాతం తగ్గుదల నమోదయింది.

. కేసుల విచారణ త్వరితగతిన జరిగి సాక్ష్యాధారాలతో నేర నిరూపణ చేసి నేరస్థులకు శిక్ష పడేలా కృషి చేస్తున్నారు. మొత్తం 550 కేసులను ఫాస్ట్ ట్రాక్ కేసులు గా గుర్తించగా అందులో 68 కేసుల్లో నేరస్థులకు సంబంధిత కోర్టులు శిక్ష విధించాయి. కేసుల్లో నేరారోపణలు రుజువు చేసి 57 శాతం కన్విక్షన్ రేట్ సాధించడం జరిగింది. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన తీవ్రమైన 11 కేసుల్లో ముద్దాయిలకు కోర్టులో సాక్ష్యాధారాలతో నేర నిరూపణ చేసి యావజ్జీవ కారాగార శిక్ష విధించేలా పోలీస్ అధికారులు సమష్టిగా కృషి చేశారు. ఈ ఏడాది నమోదైన కేసులతో పాటు ప్రారంభంలో ఉన్న కేసులు మొత్తం 8189 కేసులు ఉండగా, గణనీయంగా తగ్గించి ప్రస్తుతం వాటి సంఖ్య 1894 కేసులుగా ఉన్నాయి. 2022 లో 14344 కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించగా, ఈ ఏడాది దాదాపు రెట్టింపు కేసులను అనగా 27,764 కేసులను పరిష్కరించారు.

## అంగన్ వాడి టీచర్లను, ఆయాలను నమ్మించి మోసం చేసిన సీఎం

విశాలాంధ్ర -కమలాపురం : స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణంలో ఏఐటీయూసీ సిఐటి యుసి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు ఆధ్వర్యంలో శనివారం 19 రోజు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి క్లస్టర్ రాణి జ్యోతి లు మాట్లాడుతూ అంగన్ వాడి టీచర్లను, ఆయాలను నమ్మించి మోసం చేసిన సీఎంగా నిండ మోస్తారని వారు తెలిపారు.2019 ఎన్నికలకు ముందు పాదయాత్ర చేస్తూ మీకు నేను వున్నా అంటు పక్క రాష్ట్రాల తో పోలుచుకుంటే అన్ని విధాలుగా మీకు జీతభత్యాలు పెంచుతామని హామీ ఇచ్చి, నాలుగున్నర సవంత్సరాలు గడుస్తున్నా కూడా ఇచ్చిన హామీలు నెరవేర్చకపోక, శాంతియుతంగా దీక్షలు చేస్తుంటే సచివాలయ ఇతర సిబ్బందిని ఉపయోగించి అంగన్వాడీ పాఠశాలల యొక్క తాళాలు పగలకొట్టి నడుపుతామని చెప్పడం ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రి కూడా చెయ్యలేదు అని, తెలిపారు. అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు న్యాయం చెయ్యలేని ముఖ్యమంత్రి 5 కోట్ల ఆంధ్రుల జీవితాలను ఏ విదంగా ఉద్ధరిస్తారని అన్నారు. సుప్రీంకోర్టు 20 22 ఏప్రిల్ 21న అంగడివానులందరికీ చట్టం 1972 ప్రకారం మూడు నెలలుగా చర్యలు తీసుకోవాలని తీర్పునిచ్చిందని గుర్తు చేశారు. కేంద్రంతో ముడిపెట్టిన కనీసం వేతనం రూ 26 వేలు అందరికీ పెన్షన్ తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. మీరు పాదయాత్రలో ఇచ్చిన హామీని తప్పనిసరిగా అమలు చేయాలని వారు మరోసారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సిఐటియుసి వర్కర్స్ అండ్ హెల్పర్స్ నాయకురాలు పాల్గొన్నారు.

## 19వ రోజుకు చేరిన అంగన్‌వాడీ నిరసనలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : అంగన్వాడీల 19 రోజులు నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నుండి గ్రామ సచివాలయం వరకు ర్యాలీ కొనసాగింది అనంతరం సచివాలయ సిబ్బందికి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఏఐటియుసి అన్నమయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాల్ల శ్రీనివాసులు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులకు 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేతగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలంగాణా కంటే వెయ్యి రూపాయలు అదనంగా వేతనం ఇస్తానని వాగ్దానం చేశారు. అంగన్వాడీ నాయకులను చర్చలకు పిలిచి ముఖ్యమంత్రికి మహిళల మీద ప్రేమ ఉంది సంక్రాంతి వరకు సమ్మెను ఆపండి అని సూక్తిరత్నావళి బోధించాలని చూస్తున్నారు. త్వరలో ఎన్నికలు రానున్నాయని ఒకవైపు ముఖ్యమంత్రి చెబుతుంటే, మరోవైపు సంక్రాంతి వరకు ఆగమనడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధి అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సుకుమారి ఓబులమ్మ గౌరవ అధ్యక్షురాలు ప్రభావతమ్మ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హేమాశ్రీని అభినందించిన ప్రసాద్‌బాబు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: హైదరాబాద్ లో గచ్చిబౌలి స్టేడియం నందు భారత్ ఆర్ట్స్ అకాడమి,యూనియన్ బ్యాంక్ వారి అధ్వర్యంలో కళకార్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు నిర్వహించిన కూచిపూడి కళా వైభవం మహాబృంద నాట్యం నృత్య పోటీలలో పాల్గొని గిన్నీస్ వరల్డ్ రికార్డ్ రిజిస్టర్ అయిన అన్నమయ్య జిల్లా తరుపున రాయచోటి నుండి "మణి డాన్స్ అకాడమీ" తరుపున పాల్గొన్న హేమాశ్రీ రిజిస్టర్ ఐన సందర్భంగా శనివారం సాయంత్రం టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు అవార్డు పొందిన హేమాశ్రీని ఆశీర్వదించి అభినందించారు. రాబోయే రోజులలో ఇంకా అనేక నేషనల్,ఇంటర్ నేషనల్ నృత్య పోటీలలో పాల్గొని అన్నమయ్య జిల్లాకు రాయచోటి కి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో డాన్స్ మాస్టర్ మణి, శివాజీ, లాయర్ సతీష్ కుమార్ రెడ్డి, బడిశెట్టి రవి, మన్నేరు రామాంజనేయులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే విశాలాంధ్ర లక్ష్యం

### క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** పేద, మధ్య తరగతి, కార్మిక, కర్షక జీవుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆయా సమస్యల పరిష్కార దిశగా వార్తలు ప్రచురించడం విశాలాంధ్ర దినపత్రిక లక్ష్యంగా పయనిస్తోందని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కౌన్సిల్ సమావేశ భవణంలో విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పేద, బడుగు, బలహీనవర్గాల సమస్యలపై స్పందించడంలో విశాలాంధ్ర దిట్ట అన్నారు. ఎప్పటికప్పుడు సామాజిక రాజకీయ తాజా వార్తలు అందించడంలో విశాలాంధ్ర పత్రిక పేరు ప్రఖ్యాతులు సాధించిందన్నారు. ఎన్నో సంచలనాలకు మారుపేరు గాంచిన విశాలాంధ్ర పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ సీఎస్ ఖాజా, కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి, మండ్ల మల్లికార్జున, చాంద్‌బాష, టీఈసీ కెజియాజాస్మిన్ పాల్గొన్నారు.

## అగ్రనేతలను కలిసిన టీడీపీ నాయకులు

**విశాలాంధ్ర- యర్రగుంట్ల :** జమ్మలమడుగు అసెంబ్లీ నియోజక వర్గం ఎర్రగుంట్ల మండలానికి చెందిన టీడీపీ బీసీ విభాగం నాయకు లు సుంకర నాగేశ్వ రరావు, చిలమకూ రు గ్రామానికి చెందిన పులికొండ, ఉండ వల్లిలో ఆ పార్టీ రాష్ట్ర అధ్య క్షులు కింజారపు అచ్చెన్నా యుడుతో పాటు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గంలో పార్టీ పిలుపుమేరకు కొనసాగుతున్న కార్యక్రమాలను నేతలకు వివరించారు. ఇదే సమయంలో అగ్రనేతలు సైతం జరుగనున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో టీడీపీ జెండాను ఎగురవేయాలని సూచించినట్లు సమాచారం.

## 2న ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం

**విశాలాంధ్ర-రామాపురం:** రామాపురం ఎంపీడీవో కార్యాలయంలో జనవరి 2వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటలకు కొత్తగా మంజూరైన పింఛన్లు జారీ చేయడం జరుగుతుందని ఎంపీడీఓ హైదర్ వల్లి తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు అన్ని మండలాల సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు హాజరుకావాలని కోరారు.

## బీజేపీ ప్రభుత్వ అభివృద్ధిని ప్రజలకు వివరించాలి

**విశాలాంధ్ర-గాలివీడు:** బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని గ్రామాల ప్రజలకు వివరించాలని అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ బీజేపీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. శనివారం గాలివీడులో పర్యటించిన ఆయన మండల బీజేపీ అధ్యక్షుడు గొట్లమిట్ట శ్రీనువాసులు ఆధ్వర్యంలో మండల నాయకులు, శక్తి కేంద్ర ప్రముఖులు, బూత్ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా వికసిత్ సంకల్ప యాత్రలో భాగంగా బీజేపీ ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగు తున్న అభివృద్ధిని వివరిస్తూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి తీసుకురవ డానికి ప్రతీ కార్యకర్త కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. అనంతరం బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఎర్రనాగు భాస్కర్ రెడ్డి మండలంలోని పలు సమస్యలపై జిల్లా అధ్యక్షులకు వినతిపత్రం అందిం చారు. ఈకార్యక్రమంలో చంద్రమౌళి, కృష్ణ యాదవ్ ,ప్రశాంత్ పాల్గొన్నారు.

# సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

## టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** ప్రజా సంక్షేమం, రాష్ట్రాభి వృద్ధి మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అని టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బాబు ష్యూరిటీ-భవిశ్యత్తుకు గ్యారెంటీలో భాగంగా ఆయన శనివారం ఉదయం భగత్‌సింగ్ కాలనీ గౌస్ టీ స్టాల్ పరిసర ప్రాంతాలలో పాల్గొన్నారు. చంద్రబాబు మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంచారు. ఈ సంధర్భంగా టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేదలను ముఖ్యంగా మహిళల ఆర్ధిక స్వావలంబనకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టో చేయూతనిస్తుందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహాశక్తి పధకం కింద 18సంవత్సరాలు నిండిన స్త్రీలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 అందచేస్తామని, అలాగే తల్లికి వందనం పథకం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేలు అందిస్తామన్నారు. అదేవిధంగా దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తామని పేర్కొన్నారు. మహిళలకు బస్సు ప్రయాణం ఉచితంగా టికెట్‌లేని ప్రయాణం అని, అలాగే నిరుద్యోగులకు యువగళం నిధి కింద నెలకు రూ.3వేలు అందిస్తామని చంద్రబాబు పేర్కొన్నారని తెలిపారు. రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి మరోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబును చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజుపాళెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాధరెడ్డి, వెలవలి పద్మనాభరెడ్డి, పట్నం మాబాష, టీఎన్‌టీయూసీ పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు, ప్రొద్దుటూరు పటట్ణ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిశెట్టి సురేంద్ర, కరీముల్లా, సురసుర శ్రీనివాసులు, పెన్నానగర్ మసీద్, రాష్ట్ర దేవాంగ కమిటీసభ్యులు సీవి మధుబాబు, షరీఫ్, నందమూరి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మహిళల అబివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

**విశాలాంధ్ర - రైల్వేకోడూరు :** మహిళల అబివృద్ధే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ఎపి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎపిఎండిసి పౌండేషన్ వారి సహకారంతో స్కిల్ హబ్ లో శిక్షణ పొందిన కోడూరు నియోజకవర్గానికి చెందిన 120 మంది మహిళలకు డాల్ఫిన్ డేల్ హైస్కూల్ ప్రాంగణంలో జరిగిన కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. మహిళలకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. అనేక రంగాలలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మహిళలు ఒకరి మీద ఆధారపడి కుండా సొంత కాళ్లపై నిలబడి జీవనం కొనసాగించడానికి ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అం దిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి స్కిల్ డెవలప్మెంట్ చైర్మ న్ కొండూరు అజయ్ రెడ్డి, ఎపిఎండిసి ఎండి వెంకటరెడ్డి, వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, ఎపిఎండిసి సిపిఓ సుదర్శన్ రెడ్డి, సర్పంచి బుడిగి శివయ్య, ఉపసర్పంచ్ తోట శివసాయి, వైసిపి పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు,కంచర్ల రమణారెడ్డి, దొంతిరెడ్డి శివారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

# సృష్టికి ప్రతిసృష్టికర్తలు చిత్రాకారులు

## ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్

**విశాలాంధ్ర-కడప వైవీయూ :** సృష్టికి ప్రతిసృష్టి కర్తలు చిత్రాకారులు అని యోగివేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం, ఫైన్ ఆర్ట్స్ విభాగాధిపతి డాక్టర్ కె. మృత్యుంజయరావు ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయంలో "జీవన సంప్రదాయాలు" మ్యూరల్ పెయింటింగ్ పై ఐదురోజుల కార్యశాల ముగింపు సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ చిత్రకారులు కావాలన్నా ఒక ఉన్నతమైన ఆశయంతో కోర్సులో ప్రవేశాలు పొంది ఉంటారని ఆ ఆశయాన్ని నెరవేర్చుకోవాలన్నారు. సృజనాత్మకమైన ఈ కళలో ప్రవేశాలు పొంది శ్రమిస్తున్న మీకందరికీ అభినందనలు. ఐదు రోజుల కార్యశాలలో నిపుణుల ద్వారా విలువైన నైపుణ్యాలు పొంది ఉంటారని భావిస్తున్నామన్నారు. ప్రొఫెషనల్ ఆర్టిస్ట్‌గా తయారు కావడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. చిత్రాల గీసే ఉన్నప్పటికీ నిపుణులు ఇచ్చే మెలుకువలు, మార్గదర్శకత్వం గొప్పదన్నారు. ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులకు అవసరమైన నిధులు ఇచ్చేందుకు ఎప్పు డు సిద్ధంగా ఉన్నామని, విద్యా ర్థులు అత్యున్నత నాణ్యత కలిగిన బోధనను, నైపుణ్యాలను పొందాలని ఆకాంక్షించారు. కార్యశాల నిర్వాహకులు డా మృత్యుంజయరావును, సిబ్బందిని అభినందించారు. పీజీ కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య ఎస్.రఘునాథ రెడ్డి మాట్లాడుతూ కార్యాశాలలో విద్యార్థులు గోడలపై 16, 32 అడుగుల చిత్రాలు విశ్వవిద్యాలయానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. కార్యశాల రిసోర్స్ పర్సన్ లు విజయవాడ, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఫైన్ ఆర్ట్స్) పి.సంతోష్ కుమార్, వైజాగ్ కు చెందిన సమకాలీన కళాకారుడు కె. రవి లు చిత్రకళలోమెళుకువలు తెలిపారు. కార్యక్రమంలో కార్యశాల సమన్వయకర్తలు సి.వెంకటేష్ బి.చినరాయుడు, బి.ఈరప్ప, ఎం.వాసవి, డాక్టర్ కె రెడ్డి శేఖర్ రెడ్డి, సాంకేతిక సహాయకులు సుధాకర్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన

**విశాలాంధ్ర-యర్రగుంట్ల :** స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం అధికార వైసీపీ విద్యార్థి విభాగం నేతలు విద్యార్థులకు ఉద్దేశించిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్బంగా వారు విద్యార్థులతో కలిసి అక్కడే భోజనం చేశారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించడం జరుగుతోందని వారు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆర్ఎస్ షాహీద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ అబ్దుల్‌ఖాదర్, మండల కన్వీనర్ రుద్రసేనారెడ్డితో పాటు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గువ్వల చెరువులో ఉచిత వైద్య శిబిరం

**విశాలాంధ్ర- రామాపురం:** మండలంలోని గువ్వల చెరువు ఎంపీయుపి తెలుగు పాఠశాల నందు ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలు వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మాదాసు కుమార్ తెలిపారు. సిద్ధర్థ న్యూరో కేర్ ఆసుపత్రి కడప ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తారు అన్నారు. ఈ వైద్య పరీక్షలో మెదడు వెన్నపూస నరముల డాక్టర్ మోహన్ సిద్ధార్థ వైద్య నిపుణులు వ్యాధి నిపుణులు హాజరవుతారని అన్నారు. దీర్ఘకాలిక వ్యాధుల పైన నేడు ఆదివారం వైద్య పరీక్షలు నిర్వహిస్తారని ఆయన అన్నారు.

## రామకృష్ణారెడ్డికి డాక్టరేట్ ప్రదానం

**విశాలాంధ్ర-గాలివీడు:** గాలివీడు వాసి ప్రముఖ విద్యావేత్త, ఆర్కే అబాకస్ చైర్మన్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు. ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్శిటీ (ఐఏఓ) వారి ఆధ్వర్యంలో హెూసూర్ నందు శనివారం రామకృష్ణారెడ్డికి గౌరవ డాక్టరేట్ ప్రదానం కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. విద్యారంగంలో ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం జరిగింది. గరుగుపల్లె పంచాయతీ ఇడపన్ చేనుపల్లెలో ఒక చిన్న మధ్యతరగతి వ్యవసాయ రంగంలో పుట్టి, విద్యారంగంలో రాణించి, విద్యారంగానికి వైవిధ్యమైన సేవలు చేసి, వేలాది మంది విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతూ గౌరవ డాక్టరేట్ పొందిన డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డిని పలువురు విద్యావేత్తలు, విద్యార్థుల తల్లి దండ్రులు అభినందించారు. తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివ ర్శిటీ (ఐఏఓ) వారు గౌరవ డాక్టరేట్‌తో సత్కరించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.